కల్తీ కల్లు-బెల్ట్ షాపులపై నియంత్రణ ఏది?

◆ గ్రామాలలో విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు

◆ కల్తీ కల్లుతో ప్రజల ప్రాణాలతో చెలగాటం

◆ మూడు క్వార్టర్లు, ఆరు బీర్లుగా కొనసాగుతోంది

◆ గుడులు బడులు పక్కలనే సిట్టింగ్‌లు

నారాయణపేట ప్రతినిధి, జూలై 12 ప్రభాతవార్త: పట్టణాల్లో ఉండాల్సిన మద్యం దుకాణాలు నేడు పల్లెల్లో గల్లీకొకటి పుట్ట గొడుగుల్లా వెలుస్తున్నాయి. మద్యం విక్రయాలు విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు చేస్తున్నారు.గుడులు బడులు అంటూ అడ్డు అదుపు లేకుండా పోయింది.గ్రామాలలో చాలా మాటకు కల్తీకల్లు విక్రయిస్తున్నారు. కల్తీకల్లు నుండి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు వాస్తవానికి చెట్టు నుంచి సేకరించిన కల్లు మాత్రమే అమ్మాలి. కొందరు నిబంధనలకు విరుద్ధంగా రహస్యంగా డైజోఫాం,ఆల్ఫాజోలం,క్లోరల్ హైడ్రేట్, క్లోరోఫాం (మత్తుకు), చక్రీన్ (రుచికి), తెల్ల పొడర్ (చిక్కదనానికి) తదితర పదార్థాలు నీటిలో కలిపి కల్లుగా తయారు చేస్తుంటారు. ఇలా తయారుచేసిన కల్లును సీసాకురూ.10 నుంచి రూ.30 వరకు విక్రయిస్తున్నారు. దీనికి అలవాటు పడితే ఇక అంతే జిల్లాల్లో దందా జోరుగా సాగుతోంది. దీంతో ఉదయం నుంచి మొదలుకొని రాత్రి వరకు మద్యం అమ్మకాలు జోరుగా సాగుతుండటంతో బెల్టుషాపులలో మద్యం ఏరులై పారుతోంది. బెల్టు షాపులు లేవని అధికారులు చెబుతున్నా అవి లెక్కల వరకే పరిమితమవుతున్నాయి. నూతనంగా ఎక్సైజ్ శాఖ మద్యం పాలసీని తీసుకువచ్చి ఎమ్మార్పీ ధరలకే మద్యం విక్రయించేలా,కల్తీ మద్యాన్నిఅరికట్టేలా చర్యలు తీసుకోవాల్సిన ఎక్సైజ్ శాఖ అధికారులు పట్టించుకోకపోవడంతో బెల్టుషాపు నిర్వాహకులకు హద్దు లేకుండా పోతుంది.దీంతో వారి వ్యాపారం మూడు క్వార్టర్లు,ఆరు బీర్లుగా కొనసాగుతోంది. జిల్లాలో దాదాపుగా అన్ని గ్రామాల్లో ఒకటి నుంచి రెండు కంటే ఎక్కువ బెల్టు షాపులు నిర్వహణ కొనసాగుతుందంటే ఎక్సైజ్ అధికారుల పనితీరు ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.

24 గంటల సర్వీస్ ఇస్తున్నాయి: గ్రామాల్లో ఎటువంటి అనుమతులు లేకుండా ఏర్పాటు చేసుకున్న బెల్టుషాపుల సమయపాలన లేకుండా తెల్లవారుజాము నుంచి అర్ధరాత్రి వరకు మద్యం అందుబాటులో ఉంటుంది. గ్రామాల్లోని కూలి పనులు చేసుకునే నిరుపేదలు బెల్టుషాపులకు అలవాటుపడి కూలీ పనులకు సైతం పోకుండా నిత్యం గ్రామాల్లో మద్యం మత్తులో ఉంటున్నారు. అందుబాటులో వైన్స్ ఉన్న ప్రాంతాల వైన్స్ షాపుల నుంచి మద్యం కొనుగోలు చేసి గ్రామాలకు తీసుకువెళ్లి ఒక మద్యం బాటిల్‌పై ఎంఆర్‌పీ రేటు కంటే రూ.30 వరకు అదనంగా వసూలు చేస్తున్నారు.

పట్టించుకోని అధికారులు: గ్రామాల్లో మద్యం అమ్మకాలు సిండికేట్‌గా మారడంతో బెల్టుషాపులు విచ్చలవిడిగా కొనసా గుతున్నాయి. హోటళ్లు, కిరాణా షాపులు బెల్ట్ షాపులుగా తయారవుతున్నాయి. టెండర్లు దక్కించుకున్న కాంట్రాక్టర్లు లాభార్జన ధ్యేయంగా గ్రామీణ ప్రాంతాల వారికి విక్రయిస్తున్నారు. మద్యం షాపులను రహదారుల పక్కన నిర్వ హించరాదని అధికారికంగా వెళ్లడించిన ప్పటికి గ్రామాల్లో రోడ్లపక్కనే దర్జాగా మద్యం విక్రయి స్తున్నానంబంధిత ఎక్సైజ్ అధికారులు మామూళ్ల మత్తులో ఉండి పట్టించుకోవడం లేదనే ఆరోపణలు ప్రజల నుంచి వినిపిస్తున్నాయి.

మద్యం నిషేధం అవగాహన శూన్యం: గ్రామాల్లో మద్యానికి బానిసైన కొందరు వ్యక్తులు అనారోగ్యం పాలవడంతో పాటు కుటుంబాలు అప్పుల కొరల్లో చిక్కుకోవడం, గొడవలు వంటి సంఘటనలు చోటు, చేసుకోవడంతో ఎక్సైజ్ అధికారులు నిషేధిత గ్రామాల వైపు చూసి చూడనట్లు వ్యవహరించడంతో మూడు నెలల్లోనే మద్యం అమ్మకాలు పునఃప్రారంభమవడంతో నిషేధ తీర్మానాలు బుట్ట దాఖలయ్యాయి.

నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలి: గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహించడం వలన మద్యానికి బానిసైన కుటుంబాలు అప్పుల పాలై రోడ్డున పడుతున్నాయి. చేసిన కష్టమంతా తాగుడికే ధారపోస్తున్నారు. ముఖ్యంగా యువత మద్యానికి ఆకర్షితులవుతున్నారు. గ్రామాల్లో ఎక్కువగా ప్రజల మధ్య అల్లరులు, గొడవలు జరగడానికి మద్యం కారణమవుతోంది. బెల్టుషాపుల నిర్వాహకులపై ఎక్సైజ్ అధికారులు ఎలాంటి చట్టపరమైన చర్యలు తీసుకుంటారో వేచిచుడాలి.

పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి పదవులు వస్తాయి

కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో టిపిసిసి ఉమ్మడి పాలమూరు జిల్లా ఇంఛార్జ్ కుసుమ కుమార్, ఏఐసిసి కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్

సమావేశంలో మాట్లాడుతున్న కుసుమ కుమార్

గద్వాల, జూలై 12, ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడిన ప్రతీ ఒక్కరికి ప్రాధాన్య క్రమంలో పదవులు అప్పగిస్తామని టిపిసిసి ఉమ్మడి పాలమూరు జిల్లా ఇంచార్జీ కుసుమ కుమార్ తెలిపారు.కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశం జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని హరిత హోటల్‌లో శనివారం గద్వాల, అల్లంపూర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిదు లుగా ఏఐసిసి కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ, నాగర్‌కర్నూల్ పార్లమెంటు ఇంచార్జీ కొండేటి మల్లయ్య,టిపిసిసి నాయకులు శ్రీనివాసులు, మున్సిపల్ మాజీ చైర్మన్ బి.ఎస్.కేశవ్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని నమ్మి ఓట్లు వేసిన ప్రజలకు,కాంగ్రెస్‌పార్టీని నమ్ముకున్న ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందన్నారు. – మిగతా 2లో..

మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో

వచ్చిన దరఖాస్తులు పరిష్కరించాలి

●రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్

మాట్లాడుతున్న రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్

మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 12 ప్రభాతవార్త : భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన భూ సంబంధిత పెండింగ్ దరఖాస్తులు విచారణ చేసి త్వరగా పరిష్కరించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ తహశీల్దార్‌లను ఆదేశించారు. శనివారం అదనపు తహశీల్దార్ కార్యాలయంను ఆకస్మిక తనిఖీ చేశారు. మహబూబ్‌నగర్ అర్బన్, రూరల్, కోయిల్‌కొండ, హన్వాడ, మహమ్మదాబాద్, నవాబ్ పేట, బాలానగర్, జడ్చర్ల మండల తహశీల్దార్ కార్యాలయంను రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ ఆకస్మిక తనిఖీ చేసి భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారం,రేషన్ కార్డులు జారీకి విచారణ, సి.ఎం.ప్రజావాణిదరఖాస్తులు,ఓటర్ జాబితాలో మార్పులు, చేర్పులు దరఖాస్తులు పెండింగ్ ఆయా తహశీల్దార్‌లతో సమీక్షించి ఆదేశాలు జారీ చేశారు. భూభారతి రెవెన్యూ సదస్సుల్లోవచ్చిన దరఖాస్తులు ఎన్ని వచ్చాయి, ఏ సమస్యలపై వచ్చాయి.వాటి పరిష్కారం ఫైనోటీస్, విచారణ చేసి త్వరగా పరిష్కారం చేయాలని ఆదేశించారు. సిఎం ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులు పరిష్కరించాలని ఆదేశించారు. తహశీల్దార్‌లాగిన్‌లో ఉన్న రేషన్ కార్డు దరఖాస్తులు క్షేత్ర స్థాయి విచారణ త్వరగా పూర్తి చేయాలనిఆదేశించారు. ఓటర్ జాబితాలో మార్పులు చేర్పులు,నమోదు దరఖాస్తులుబిఎల్ఓలు, సూపర్ వైజర్‌లు త్వరగావిచారణ చేసి పరిష్కరించాలని కోరారు.

తహసీల్దార్ కార్యాలయంలో రికార్డులు పరిశీలిస్తున్న రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్

జూరాలకు లక్ష క్యూసెక్కుల ఇన్‌ఫ్లో

- 10 గేట్ల ద్వారా దిగువకు నీటి విడుదల

జూరాల గేట్ల ద్వారా నీటి విడుదల

మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 12, ప్రభాతవార్తః జూరాల డ్యామ్‌కు వరద స్వల్పంగా స్థిరంగా కొనసాగుతున్నది. శనివారం జూరాలకు 108,000క్యూసెక్కుల ఇన్ ఫ్లో నమోదైంది. జూరాల పూర్తి సామర్థ్యం 9.657 టీఎంసీలు కాగా ప్రస్తుతం జూరాలలో 4.573 టీఎంసీల నీటి నిల్వ ఉన్నది. పవర్ హౌస్ కు 31,624 క్యూసెక్కులు, స్పిల్ వే ద్వారా 68,810 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. అదేవిధంగా బీమా లిఫ్ట -1కు 1,300 క్యూసెక్కులు, కోయిల్ సాగర్ లిఫ్ట్ కు 315 క్యూసెక్కులు,ఆర్డీఎస్ కెనాల్‌కు 150 క్యూసెక్కులు, ఎడవ కాలువకు 1030 క్యూసెక్కులు, కుడి కాలువకు 470 క్యూసెక్కులు, సమాంతర కాలువకు 800 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. జూరాల నుంచి 1,04,493 క్యూసెక్కుల అవుట్ ఫ్లో నమోదయింది.

నిండుకుండలా శ్రీశైలం డ్యాం

- 883 అడుగులకు చేరుకున్న నీటిమట్టం
- కొనసాగుతున్న విద్యుదుత్పత్తి

మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై12, ప్రభాతవార్త: శ్రీశైలం జలాశయం నిండుకుండలా మారింది. శ్రీశైలం ప్రాజెక్టు నుంచి 3గేట్ల ద్వారా నీటి విడుదల కొనసాగుతున్నది. కర్ణాటక నుంచి కృష్ణా నదికి భారీగా వరద జలాలు రావడంతో జూరాల నుంచి శ్రీశైలం ప్రాజెక్టుకు ఇన్‌ఫ్లో నమోదవుతున్నది, దీంతో ప్రాజెక్టు నీటిమట్టాలు గరిష్ట స్థాయికి చేరుకున్నాయి. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులగాను ప్రస్తుతం 883.00 అడుగులకు చేరుకున్నది. ఇక నీటి నిల్వలు 215 టీఎంసీలకుగాను 204.3520 టీఎంసీలకు చేరుకున్నాయి. ప్రాజెక్టు ఒక గేటు 10అడుగుల మేర ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు. కాగా భారీ ఇన్ ఫ్లోతో ఏపీలోని పోతిరెడ్డిపాడుతో పాటుగా తెలంగాణలోని మహాత్మాగాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి నీళ్ల విడుదల చేస్తున్నారు. అలాగే కుడి గట్టు జలవిద్యుత్ కేంద్రానికి 33,015 క్యూసెక్కులు, ఎడమ గట్టు జల విద్యుత్ కేంద్రానికి 35,315 క్యూసెక్కులు ద్వారా రెండు తెలుగు రాష్ట్రాలకు విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతుంది. ప్రస్తుతం ప్రాజెక్టుకు జూరాల నుంచి 31,624 క్యూసెక్కులు, సుంకేసుల నుంచి 39,170క్యూసెక్కుల నీళ్లు వచ్చి డ్యాంలోకి చేరుతున్నాయి. మొత్తంగా శ్రీశైలం జలాశయం నుంచి 153120క్యూసెక్కులు దిగువకు నాగార్జున సాగర్‌కు విడుదలయ్యాయి.

శ్రీశైలం ఒక గేటు నుంచి విడుదలవుతున్న వరద

మక్తల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా

- కమ్యూనిటీ హాల్, అంగన్‌వాడీ సెంటర్‌లకు కొత్త భవనాలను నిర్మించాలి
- మక్తల్‌లో సెట్విన్ స్కిల్ సెంటర్ ఏర్పాటుకు కృషి
- క్రీడా మైదానాన్ని అభివృద్ధి పరుస్తా
- రాష్ట్ర పాడిపరిశ్రమలు, క్రీడాశాఖ మంత్రి వాకిటి శ్రీహరి

మక్తల్ టౌన్, జూలై 12 ప్రభాతవార్త: మక్తల్ పట్టణ కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభ నిమిత్తం మక్తల్‌లోని మూడవ వార్డుకు వచ్చిన తెలంగాణ రాష్ట్ర పాడి పరిశ్రమలు, క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి కేశవనగర్‌కమ్యూనిటీ హాల్1వ నెం.అంగన్వాడి సెంటర్‌లకు కొత్త భవనాల ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. అంబేద్కర్ సంఘం అధ్యక్షులు అధ్యక్షులు పృథ్వీరాజ్ కమ్యూనిటీ హాల్ 1981లో ప్రభుత్వంచే నిర్మించబడిందని ప్రస్తుతం శిథిలావస్థకు చేరిందని దాని స్థానంలో కొత్త కమ్యూనిటీ భవనంను నిర్మించాలని మంత్రి వాకిటి శ్రీహరికి విన్నవించడం జరిగింది. మూడో వార్డులోని 1వనెంబర్ అంగన్వాడి సెంటర్‌కు సొంత భవనం లేకపోవడం తెలుసుకొని మంత్రి స్పందిస్తూ వెంటనే అంగన్వాడీ భవన రూపకల్పనలు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. పాత కమ్యూనిటీ భవనంలో సెట్‌విన్ సంస్థ ద్వారా ఎంతో మందికి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం స్థల భవనాన్ని పరిశీలించారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. తన సన్నిహితుడైన గాయత్రి అనిల్ మాతృమూర్తిని పరామర్శించి తన ఆరోగ్యం పట్ల బాగోగులను తెలుసుకొని కాసేపు ముచ్చటించారు.అంతకుముందు వారు క్రీడా మైదానాన్ని తిరిగి పరిశీలించారు. మైదానంలో ఆడుతున్న క్రీడాకారులతో మాట్లాడుతూ మీలాంటి ఎందరో క్రీడాకారుల్ని తయారు చెయ్యడం కొరకు రాష్ట్రంలో గల దాదాపు అన్ని మైదానాల్ని పునరుద్ధరించే దిశగా అడుగులువేస్తున్నామని అన్నారు. అందులో భాగంగా మక్తల్ క్రీడా మైదానానికి కావాల్సిన వసతులను త్వరలోనే కల్పించ బోతున్నామని హామీ ఇచ్చారు. అదే విధంగా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మక్తల్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను తీసుకొచ్చి దానికి కావాల్సిన భవన నిర్మాణం కోసం స్థలాలను పరిశీలించగా, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ భవనాన్ని డిగ్రీ కళాశాలకు కేటాయించడం కోసం సంబంధిత అధికారులతో మాట్లాడాం అని తెలియజేశారు. త్వరలోనే ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సొంత భవనం ఏర్పాటు చేస్తాం, ప్రజలు కట్టబెట్టిన బాధ్యతతో మక్తల్ నియోజక వర్గాన్ని అభివృద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ముఖ్య నాయకులు మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ గాయత్రి అనిల్‌కుమార్,జెడ్పిటిసి లక్ష్మారెడ్డి, పట్టణ అధ్యక్షులు ఏ రవికుమార్ కట్టా సురేష్, కోళ్ల వెంకటేష్, బిల్డర్ తాయప్ప, పొర్ల నరసింహ, కర్రెంకృష్ణ, కర్రెమ్ హనుమంతు, కర్రెం అంజప్ప,జుట్ల అంజప్ప, పొర్ల నరేందర్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పృథ్వీరాజ్, ప్రధాన కార్యదర్శి కృష్ణ బండారి, సహాయ కార్యదర్శి రవికుమార్, కోశాధికారి త్రిమూర్తి, తల్వార్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులతో మాట్లాడుతున్న మంత్రి డా. వాకిటి శ్రీహరి

అనిల్ గాయత్రి మాతృమూర్తికి ఆత్మీయ పలకరింపు

ప్రతి ఒక్క కేసుపై సీఐ అధికారి పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలి

- ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తును త్వరితగతిన పూర్తి చేయాలి
- లాంగ్ పెండింగ్ కేసుల ఛేదనకు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలి
- సక్రమంగా దర్యాప్తు నిర్వహించి నేరస్థులకు శిక్షలు పడేవిధంగా కృషి చేయాలి
- దృశ్య సమీక్షా ద్వారా అధికారులకు పలు సూచనలు చేసిన ఎస్పీ



దృశ్య సమీక్షా ద్వారా అధికారులకు పలు సూచనలు చేస్తున్న ఎస్పీ

వనపర్తి, జూలై 12 ప్రభాతవార్త: జిల్లాలో నమోదైన ప్రతి ఒక్క కేసులో నిందితులు ఎట్టి పరిస్థితుల్లో తప్పించుకోకుండా దర్యాప్తు పురోగతిపై పూర్తి క్షుణ్ణంగా పర్యవేక్షించాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. శనివారం రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని పోలీసు అధికారులతో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ పెండింగ్ కేసులపై దృశ్య సమీక్షా సమావేశం నిర్వ హించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అండర్ ఇన్వెస్టిగేషన్‌లో ఉన్న గ్రేవ్,నాన్ గ్రేవ్, మిస్సింగ్ కేసుల వివరాలు ఆడిగి తెలుసుకున్నారు. ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తును త్వరితగతిన పూర్తి చేసి బాధితులకు అండగా ఉండాలని, అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులు పరిమిత లిమిట్‌లో ఉండాలని. ఫోక్సో, ఎస్సీ ఎస్టీ, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి, 60 రోజుల్లో కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలి. ప్రతి అధికారికి పూర్తి ఇన్వెస్టిగేషన్, స్టేషన్ మేనేజ్మెంట్ తెలిసి ఉండాలని, ప్రతిరోజు కేసులను ఆన్లైన్లో నమోదు చేయాలని సూచించారు. కేసులను అన్ని కోణాలలో ఇన్వెస్టిగేషన్ చేసి కేసు ఫైనల్ చేయాలని సూచించారు. లాంగ్ పెండింగ్ కేసులు త్వరగా చేదించాలి అని తెలిపారు. లాంగ్ పెండింగ్ కేసుల ఛేదనకు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలని సీఐలకు సూచించారు. పోక్సో, అత్యాచార కేసులలో జిల్లా భరోసా సేవలను వినియోగించుకొని, బాధితులకు మెడికో, లీగల్ సేవలను అందిస్తూ, వీలైనంత త్వరగా ఇన్వెస్టిగేషన్ పూర్తి చేయాలని, దోషులను న్యాయస్థానం ముందు ప్రవేశపెట్టాలని అన్నారు ఆన్‌లైన్ బెట్టింగ్స్, బెట్టింగ్ యాప్స్, ఆన్‌లైన్ మోసాలు, డ్రగ్ దుర్వినియోగం ట్రాఫిక్ రూల్స్ పై జిల్లా ప్రజలలో, విద్యాసంస్థలలో కమ్యూనిటీ పోలిసింగ్ ద్వారా అవగాహన కల్పిస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో డిసిఆర్బి ఎస్సై, తిరుపతి రెడ్డి, ఐటి కోర్, డిసిఆర్బి, కమ్యూనికేషన్ పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డిజిటల్ బోర్డుపై బోధిస్తున్నారా..

విద్యార్థులను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే యెన్నం

బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచన

మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 12 ప్రభాతవార్త: మహబూబ్‌నగర్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అరుణకుమారిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాలలోని తరగతి గదులను ఆయన పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి ఎలా చదువుకొంటున్నారని అడిగారు. మంచిగా చదువుకొని జీవితంలోఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆయన సూచించారు. విద్యార్థుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. డిజిటల్ బోర్డులో మీ టీచర్లు పాఠాలు బోధిస్తున్నారా అని అడిగారు. మీకు డిజిటల్ బోర్డు ఉపయోగించడం తెలుసా అని అడిగారు.కొందరు విద్యార్థులు డిజిటల్ బోర్డు మీద ఫిజిక్స్, బయాలజీ , సబ్జెక్టులను బోధించారు.ఎమ్మెల్యే ఆసక్తిగా విన్నారు, అనంతరం ఎమ్మెల్యే విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లమ్మ్ యాదవ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, సిఎంఒ బాలు యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అజ్మత్ అలి, రామస్వామి, కృష్ణకాంత్ రెడ్డి, సంజీవరెడ్డి, దోమ పరమేశ్వర్ పాల్గొన్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి

ఓట్ల కోసం బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్

◆ బీసీ రిజర్వేషన్ల పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం నాటకాలాడుతోంది

◆ కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్ ధ్వజం

నారాయణపేట ప్రతినిధి, జూలై 12 ప్రభాతవార్త: బీసీ రిజర్వేషన్ల పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం నాటకాలాడుతోందని కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్ విమర్శించారు. శని వారం ఆయన తన కార్యాలయంలో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. బీసీ బిల్లు రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉండగా, రిజర్వేషన్లు పెంచుతూ ప్రభుత్వం తెచ్చే ఆర్డినెన్స్ పై గవర్నర్ సంతకం పెడతారా? అని ప్రశ్నించారు. తెలంగాణ ప్రభుత్వం పంపించిన బిల్లు రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉన్నప్పటికీ ఆ బిల్లుపై ఏమి తేల్చకుండా ఆర్డినెన్స్ తీసుకురావడంలో ఉన్న మతలబు ఏంటని ప్రశ్నించారు. బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసి పూర్తి స్వేచ్ఛ ఆయా రాష్ట్రాలకు ఉందని నొక్కిచెప్పారు.అయినప్పటికీ, ఆర్డినెన్స్ పేరుతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కావాలనే బీసీలను మరోసారి మోసం చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ సర్కార్‌కి కనీస ఇంగిత జ్ఞానం లేదని, దాగుడుమూతలాడుతు బీసీల జీవితాలతో చెలగాటం ఆడుతూ వారిని రాజకీయాస్త్రాలుగా మార్చుకునే ప్రయత్నం చేస్తోందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వివిధ కులాలకు సంబంధించిన ప్రామాణిక గణాంకాలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రిజర్వేషన్లలో (ముస్లిం మైనారిటీ క్రిస్టియన్)) వివిధ కులాలకు సంబంధించిన గణాంకాలను రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు బయట పెట్టడం లేదని నిలదీశారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన బుర్ర వెంకటేశం ఆధ్వర్యంలో కమిషన్ బాధ్యతలను ఎందుకు సరిగ్గా నిర్వర్తించలేదన్నారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం 50శాతం దాటొద్దని, మరి రేవంత్ సర్కారు బీసీలకు ఏ విధంగా 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తుందని ప్రశ్నించారు. 2021లో వికాస్ కిషన్‌రావు వర్సెస్ మహారాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన కేసులో స్థానిక సంస్థల రిజర్వేషన్లకు సంబంధించి సుప్రీంకోర్టు మార్గదర్శకాలు స్పష్టంగా ఉన్నాయని గుర్తు చేశారు. ఎస్సీ, ఎస్టీలతో పాటు బీసీలకు 42శాతం రిజర్వేషన్ కేటాయించినప్పుడు 50 శాతానికి మించకూడదనే నిబంధనను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పాటించిందా? అని నిలదీశారు. రేవంత్‌రెడ్డి బీసీలను దగా చేసి ఓట్లు దండుకొనే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. బీసీలలోకి ముస్లిం మైనార్టీ వర్గాలను చేర్చడం వల్ల అసలైన బీసీలు అన్యాయమై పోతున్న సంగతిని బీసీ వర్గాలు గ్రహించాలని, బీసీలకు చెందాల్సిన రిజర్వేషన్ అవకాశాలన్నీ మైనార్టీ ముస్లిం వర్గాలు తన్నుకు పోతాయని ఇప్పటికైనా బీసీ సంఘాలు తేరుకొని జాగ్రత్త పడకపోతే చరిత్ర వారిని క్షమించదన్నారు.

వాటర్ ట్యాంక్ నిర్మాణానికి భూమి పూజ

వాటర్ ట్యాంక్ నిర్మాణానికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే కృష్ణ మోహన్‌రెడ్డి

గద్వాలటౌన్, జూలై 12, ప్రభాతవార్త: గద్వాల జిల్లా కేంద్రంలోని దౌదర్‌పల్లి సమీపంలో 2 కోట్ల వ్యయంతో 10 లక్షల లీటర్ల నూతన ట్యాంక్ ను నిర్మాణానికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి భూమి పూజా చేసి పనులను ప్రారంభించారు.దౌదర్ పల్లి సమీపంలో విశ్వం వెంచర్స్ నందు వాటర్ ట్యాంక్‌కు భూమి పూజ చేసి దౌదర్ పల్లి, పరిధిలోని మెడికల్ కాలేజ్, డబల్ బెడ్ రూమ్ వాటర్ సరఫరా కోసం పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గద్వాల జిల్లా కేంద్రంలోఅమృత్ పథకంలో భాగంగా నూతన వాటర్ ట్యాంక్‌ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.గద్వాల పట్టణంలోని ప్రజలకు నీటి సమస్య లేకుండా ఉండే విధంగా 30,40 సంవత్సరాలు దాకా ఎలాంటి నీటి సమస్య ఉండకుండా ప్రజలకు వేసవి కాలంలో కూడా నీళ్లను లభించే విధంగా కృషి చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్‌గౌడు,ఆలయం కమిటీచైర్మన్ బోయ వెంకట రాములు, వ్యవసాయ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎంపీపీ విజయ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, మాజీ కౌన్సిలర్స్ దౌలు, శ్రీను ముదిరాజ్ , పూడూరు కృష్ణ, శ్రీమన్నారాయణ, రామకృష్ణ శెట్టి, రిజ్వాన్ సుధాకర్, సుదర్శన్, నాగులు యాదవ్, వ్యవసాయ మార్కెట్‌యార్డ్ డైరెక్టర్ ఆంజనేయులు, సోమన్న పార్టీ నాయకులు ధర్మ నాయుడు,మధు, అన్వర్, ప్రవీణ్, ఓం ప్రకాష్, నరేందర్‌రెడ్డి, అధికారులు,నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మంత్రి

● బిటి రోడ్డు వేసేందుకు భూమి పూజ చేసిన మంత్రి వాకిటి శ్రీహరి

మాట్లాడుతున్న మంత్రి వాకిటి శ్రీహరి

మాగనూర్, జూలై 12 ప్రభాతవార్త: ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారంలో గ్రామస్తులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నానని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు.శనివారం మాగనూర్ మండల కేంద్రంలో నుండి అచ్చంపేట్ వరకు బిటి రోడ్డు వేసేందుకు మూడు కోట్ల ఎనభై లక్షల పనులకు మంత్రి వాకిటి శ్రీహరి భూమి పూజ చేసి మాట్లాడారు. ప్రజలుకట్టబెట్టిన బాధ్యతతో మక్తల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానన్నారు. పొలాలకు సాగునీరు అందించేందుకు కృష్ణానదిపై బ్రిడ్జి కం బ్యారేజ్ నిర్మించేందుకు కృషి చేస్తానన్నారు. మాగనూర్ పెద్దవాగుపై ఉన్న బ్రిడ్జిలకు బ్రిడ్జి కం బ్యారేజ్‌తో పాటువాగులో చెక్ డ్యాం నిర్మిస్తామని అన్నారు. నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి బీటీ రోడ్‌వేసే విధంగా కార్యచరణ ఉందన్నారు. కనీవిని ఎరగని రీతిలో తన నియోజకవర్గాన్ని ప్రతిరోజు 18గంటలు కష్టపడుతూ అభివృద్ధి చేస్తానని గర్వంగా చెప్పుకున్నారు.రోడ్డుకు భూమి పూజ చేసిన మంత్రికిఅచ్చంపేట,పెగడబండ గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలుతెలియజేస్తూ రుణపడి ఉంటామన్నారు.ఈ కార్యక్రమంలో ఆనంద్ గౌడ్, దండు ఆనంద్, దుళ్ల తిప్పయ్య, రవీందర్, శివరాంరెడ్డి నరసింహారెడ్డి, వేణు,శ్రీనివాసులు నరేష్,భాస్కర్‌తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ కార్యాలయ నిర్మాణానికి భూమి పూజ

గ్రామ పంచాయతీ కార్యాలయానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి

ఊట్కూర్, జూలై12 ప్రభాతవార్త: ఊట్కూర్ మండలంలోని అవుసలోని పల్లి గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయ నిర్మాణానికి రాష్ట్ర పశుసంవర్ధక, డైరీ డెవలప్మెంట్, క్రీడలు, యువజన సర్వీసులు, మత్స్యశాఖ మంత్రివర్యులు డా. వాకిటి శ్రీహరి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజల కోరిక మేరకు గ్రామాన్ని రెవెన్యూ గ్రామంగా చేయిస్తానని హామీ ఇచ్చారు. అదే విధంగా క్రీడాకారుల కోరిక మేరకు క్రీడా మైదానం కొరకు స్థల పరిశీలన చేసి, 2 లేదా 3 ఎకరాలలో మైదానాన్ని నిర్మిస్తానని హామీ ఇచ్చారు.

దేవాలయ ధర్మకర్తగా ప్రాణేశాచారి బాధ్యతల స్వీకరణ

ప్రాణేశాచారికి శుభాకాంక్షలు తెలుపుతున్న మంత్రి వాకిటి శ్రీహరి

మక్తల్ టౌన్, జూలై12 ప్రభాతవార్త: మక్తల్ పడ మటి ఆంజనేయస్వామి దేవాలయ వంశపారం పర్య ధర్మకర్తగా ప్రాణేషచారి బాధ్యతలు స్వీకరిస్తున్న సందర్భంగా కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి పాల్గొని శుభా కాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పడమటి ఆంజనే యస్వామి ఆలయంతో పాటు మక్తల్ నియోజకవర్గంలోని ప్రధాన ఆలయాల అభివృద్ధికి, దేవాలయాల భూములను అన్యాక్రాం తం కాకుండా కృషి చేయాలని ఎండోమెంట్ అధికారులు రాష్ట్ర మంత్రికి విన్నవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకుడు బి.కొండయ్య, నిరంజన్ గౌడ్, అశోక్ గౌడ్, గణేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గోరింటాకు సంబరాలు

◆ గోరింటాకులో ఎన్నో లాభాలు

◆ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బెక్కరి అనితారెడ్డి

గోరింటాకు సంబరాల్లో రెడ్డి సేవా సమితి మహిళ

మహబూబ్‌నగర్, జూలై 12, ప్రభాతవార్త: పాలమూరు రెడ్డి సేవా సమితి మహిళా విభాగం ఆధ్వర్యంలో బికే రెడ్డి కాలనీలోని బిబిఆర్‌రెడ్డి కమ్యూనిటీ భవనంలో శనివారం గోరింటాకు సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన మహబూబ్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కరి అనితారెడ్డి మాట్లాడుతూ ఆషాడమాసంలో గోరింటాకు పెట్టుకోవడం మన సంప్రదాయమని, గోరింటాకు గౌరీదేవికి ప్రతీకగా భావిస్తారని తెలిపారు. ఈ మాసంలో నీటిలో మహిళలు ఎక్కువగా పనిచేయడం వల్ల చేతులు, కాళ్లు చర్మవ్యాధులకు గురయ్యే అవకాశం ఉన్నదని, కావున గోరింటాకు పెట్టుకుంటే అనారోగ్యం బారిన పడకుండా ఉంటారని ఆయుర్వేదం తెలియజేస్తుందని తెలిపారు. మహిళా విభాగం అధ్యక్షురాలు మల్లు సరస్వతి మాట్లాడుతూ గోరింటాకు ధారణ వల్ల చర్మసంబంధ గర్భాశయ సమ స్యలు తొలగిపోతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళా విభాగం అధ్యక్షురాలు సరస్వతి, కార్యదర్శి స్వరూప, కోశాధికారి శోభ, వరలక్ష్మి వనజ,జ్యోతి,వంశీలత, శ్రీదేవి,సునీత ,సుమతి,అనిత,శ్రీలత, నర్మదా,శశికళ, హేమలత,ఉదయశ్రీ గీత, మాధవి,ఇందిరా పాల్గొన్నారు.

నారాయణపేట టౌన్, జూలై 12 ప్రభాతవార్త : ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని నారాయణపేట పట్టణంలోని సాయి హనుమాన్ కాలనీలో మహిళలు గోరింటాకు సంబారాలను శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మిఠాయిలు పంపిణీ చేశారు. ఒకరినొకరు గోరింటాకు పెట్టుకుని సంబరాలు జరుపుకున్నారు. అనంతరం పలువురు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సాంప్రదాయాలకు అనుగుణంగా ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలతో బాటు తదితరులు ఉన్నారు.

గోరింటాకు సంబరాలలో మహిళలు

చట్టబద్ధతలేని ఆర్డినెన్స్‌ల ద్వారా బీసీలకు ఒరిగేదేమీ లేదు

● చట్టబద్ధతతో కూడిన రిజర్వేషన్‌లు అమలు చేశాకే ఎన్నికలు నిర్వహించాలి

● బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణయాదవ్

మాట్లాడుతున్న బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణయాదవ్

నారాయణపేట, జూలై 12 ప్రభాతవార్త: నారాయణ పేట్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్‌లో నియోజకవర్గం ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించారు.ఇందులో భాగంగా బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణయాదవ్ మాట్లాడుతూ బీసీ దళపతి రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య పోరాట ఫలితంగానే కాంగ్రెస్ పార్టీఎన్నికలలో బీసీ డిక్లరేషన్‌లో బీసీ రిజర్వేషన్‌లు పెంచుతామని ప్రకటించింది తప్పా బీసీలపై ప్రేమతో కాదని, స్థానిక సంస్థల ఎన్నికలలో కంటి తుడుపు చర్యలా కాకుండా చట్ట బద్ధతతో కూడిన 42శాతం రిజర్వేషన్‌లు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చట్టబద్ధతలేని ఆర్డినెన్స్‌ల ద్వారా బీసీలకు ఒరిగేదేమీ లేదని,గతంలో కేరళ, బీహార్ రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక ఆర్డినెన్స్ ద్వారా స్థానిక సంస్థల ఎన్నికలలో రిజర్వేషన్లను పెంచాలని చేసిన ప్రయత్నాన్ని 50 రిజర్వేషన్ల సీలింగ్ విధానానికి వ్యతిరేకమవుతుందని కోర్టులు అడ్డుకున్న సంగతి తెలిసిందే, రిజర్వేషన్లు పెంపును వ్యతిరేకంగా ఎవరైనా కోర్టుకు వెళితే ఎన్నికలు ఆగిపోతాయన్న విషయం రాష్ట్ర ప్రభుత్వానికి తెలియనిది కాదని అన్నారు.రిజర్వేషన్లు అమలు కాకముందే బీసీ సంక్షేమ శాఖ మంత్రి స్వీట్లు పంచుకొని సంబరాలు చేసుకోవడం వెనుక మతలబ్ ఏమిటని ప్రశ్నించారు. అసెంబ్లీలో బిల్లు ఆమోదం పొందిన తర్వాతే పాఠశాలలు ప్రారంభమయ్యాయని విద్యాసంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఎందుకు అమలు చేయలేదని, ప్రభుత్వ అనుసంధానమైన నామినేటెడ్ పోస్టులలో బీసీలకు అవకాశం కల్పించకుండా ఎందుకు అణచివేస్తున్నారని మండిపడ్డారు. మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకున్నంత మాత్రానరిజర్వేషన్లు అమలు అయినట్లు కాదని, దానికి చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంటుందని, సంబరాలు మానుకొని చట్టబద్ధతో కూడిన రిజర్వేషన్ల అమలు కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని అధికార పార్టీలో పని చేస్తున్న ప్రజా ప్రతినిధులను మాజీ ప్రజా ప్రతినిధులను, కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ జాగృతి సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేష్‌యాదవ్, జిల్లా అధ్యక్షులు ఎడ్ల కుర్మయ్య, నారాయణపేట్ నియోజకవర్గం అధ్యక్షులు గణేష్ ముది రాజ్, వివిధ మండల అధ్యక్షులు వెంకటప్ప, గజలప్ప, రమేష్, గొడుగు నర్సిములు, వెంకటయ్య, లక్ష్మప్ప, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరగా పరిష్కరించాలి

-డీఎస్పీ ఎన్. లింగయ్య

మాట్లాడుతున్న డీఎస్పీ లింగయ్య

నారాయణపేట ప్రతినిధి, జూలై 12 ప్రభాతవార్త: కోస్గి సర్కిల్ పరిధిలోని పోలీసు అధికారులకు డీఎస్పీ ఎన్.లింగయ్య డీఎస్పీ కార్యాలయంలో పెండింగ్ కేసులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో జరిగే నేరాల నియంత్రణపై దృష్టి సారించి పెండింగ్‌కేసులను త్వరగా పరిష్కరించాలని అధికారులకు తెలిపారు. పెండింగ్‌లో ఉన్న కేసులలో గ్రేవ్, నాన్‌గ్రేవ్ కేసుల గురించి సిఐ, ఎస్ఐలను అడిగి తెలుసుకొని ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతు గ్రేవ్ నాన్ గ్రేవ్ కేసులలో ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు ఏ విధంగా ఇన్వెస్టిగేషన్ చెయ్యాలి ఏ ఏ అంశాలు క్రోడికరించాలి తదితర అంశాల గురించి వివరించారు. ప్లాన్ ఆఫ్ యాక్షన్, ఎస్ఓపి ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేసి, కేసులు ఛేదించాలి, కేసుల్లో శిక్షల శాతం పెంచాలి. ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలి, పూర్తి పారదర్శకంగా కేసులోఇన్వెస్టిగేషన్ చేయాలి,అక్రమ ఇసుక రవాణా, గంజాయి, గుట్కా, పేకాటపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి సమూలంగా నిర్మూలించాలి. ఫోక్సో, ఎస్సీ ఎస్టీ, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి, 60 రోజుల్లో కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలి. ప్రతి అధికారికి పూర్తి ఇన్వెస్టిగేషన్, స్టేషన్ మేనేజ్మెంట్ తెలిసి ఉండాలని, ప్రతిరోజు కేసులను ఆన్లైన్లో నమోదు చేయాలని సూచించారు. కేసులను అన్ని కోణాలలో ఇన్వెస్టిగేషన్ చేసి కేసు ఫైనల్ చేయాలని సూచించారు.లాంగ్ పెండింగ్ కేసులు త్వరగా చేదించాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోస్గి సీఐ సైదులు, ఎస్ఐలు విజయ్ కుమార్, బాలరాజు, స్టేషన్ రైటర్లు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికై సిపిఐ పోరాటం

● సిపిఐ జిల్లా కార్యదర్శి కె విజయ రాములు

సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ జిల్లా కార్యదర్శి కె విజయ రాములు

అమరచింత జూలై12, ప్రభాతవార్త: పాలకుల వైఫల్యాలను ఎండగడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి సిపిఐ శ్రేణులు పోరాటం నిర్వహించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కె విజయ రాములు పిలుపునిచ్చారు. శనివారం అమరచింత మండల కేంద్రంలోని పద్మశాలి ఫంక్షన్ హాల్‌లో జరిగిన సిపిఐ మండల మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ నిర్మాణంపై కార్యకర్తలతో మాట్లాడారు.గ్రామాల్లో సిపిఐ ఉద్యమాలను బలోపేతం చేసి పార్టీ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. మూడు సంవత్సరాలకు ఒకసారి జరిగే మండల మహాసభలో ఆయన పార్టీ నిర్మాణం గురించి సుదీర్ఘంగా ప్రసంగించారు. మిగతా రాజకీయ పార్టీలకు సిపిఐ కి తేడా ఉందని ఓట్ల కోసం రాజకీయం చేసే పార్టీ సిపిఐ కాదని ఆయన అన్నారు. కేంద్ర రాష్ట్ర పరిపాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలను గుర్తించి వాటి పరిష్కారానికై సిపిఐ కృషి చేస్తుందని అన్నారు. గ్రామాలలో పార్టీని పటిష్ట చేసేందుకు సమస్యలను గుర్తించి ఉద్యమాలు చేస్తూ పార్టీ నిర్మాణాన్ని సంస్థాగతంగా పెంచాలని సిపిఐ శ్రేణులకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుకు కృషి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని డిమాండ్ చేశారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చిన ఈ12 సంవత్సరాల కాలంలో మైనారిటీలకు దళితులకు బీసీలకు రక్షణ లేకుండా పోయిందని ఆరోపించారు. ప్రభుత్వ రంగాన్ని ప్రైవేటుపరం చేసి బిజెపి ప్రభుత్వం విదేశీ కార్పొరేట్లకు అమ్ముడుపోయిందని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తుందని అన్నారు.అన్ని ప్రభుత్వ సంస్థలను ప్రైవేట్ రంగానికి అప్పజెప్పి ఈ దేశాన్ని అప్పుల పాలు చేస్తుందని ఆరోపించారు. కార్మికులకు కర్షకులకు మోడీ ప్రభుత్వం తీరని అన్యాయం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాలుగు లేబర్ కోడ్లను తెచ్చి రైతులకు తీరని అన్యాయం చేసిందని అన్నారు. అంతకుముందు సిపిఐ జిల్లా సీనియర్ నాయకులు శ్యాంసుందర్ అరుణ పతాకాన్ని ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి అబ్రహం పట్టణ కార్యదర్శి రవీందర్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు శ్రీహరి, టౌన్ గోపాలకృష్ణ రమేష్ కార్యదర్శి భాస్కర్ జిల్లా కార్యదర్శి ఎండి కుతుబ్ తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల్లో విశ్వకర్మలకు 400 సీట్లు కేటాయించాలి

విశ్వబ్రాహ్మణుల డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలి

విశ్వనాధుల పుష్పగిరి ఆచార్యులు

విశ్వకర్మ చైతన్య పాదయాత్రకు అడ్డాకుల విశ్వబ్రాహ్మణుల ఘన స్వాగతం

విశ్వబ్రాహ్మణ చైతన్య పాదయాత్రకు స్వాగతం పలికిన మండల విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు

అడ్డాకుల, జూలై 12 ప్రభాతవార్త: విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ చైర్మన్ విశ్వనాధుల పుష్పగిరి ఆచార్యుల బృందం పలు డిమాండ్లతో చేపట్టిన విశ్వబ్రాహ్మణ చైతన్య పాదయాత్ర జాతీయ రహదారి నుండి అడ్డాకుల మండలంలోకి శనివారం ప్రవేశించగా వారికి మండల విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు ఘనస్వాగతం పలికారు. పాదయాత్ర చేస్తున్న విశ్వనాధుల పుష్పగిరి ఆచారి, గుగ్గిల సతీష్ ఆచారి,బాలనరసింహాచారి,రంజిత్ ఆచారిలకు మండల విశ్వబ్రహ్మణులు శాలువాలతో సత్కరించారు. ఈనెల 6న 11మందితో హైదరాబాద్ ఎల్బీనగర్ నుండి మొదలైన పాదయాత్ర ఈనెల 27న బ్రహ్మంగారి మఠం చేరుకుంటుందని ఒక కార్యాచరణలతో భవిష్యత్తు పోరాటాల కోసం యువతను సమాహితం చేసేందుకు ఈ యాత్రఒక ప్రేరణగా నిలుస్తుందని, అందవలసిన సంక్షేమ ఫలాలు, రాజకీయ ప్రాధాన్యత విశ్వబ్రాహ్మణులకు దక్కకుండా పోతున్నాయని, తెలంగాణలో 42 శాతం బిసి రిజర్వేషన్లు అమలు చేస్తే, కులాల వారీగా విశ్వకర్మలకు జనాభా ప్రకారం ఐదు శాతం స్థానిక ఎలక్షన్లో 400సీట్లను కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని పుష్పగిరి ఆచార్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెంటాచారి, భాస్కరాచారి, నవీనాచారి, జగదీశ్ ఆచారి, శ్రీధర్ ఆచారి,సతీష్ ఆచారి, శివ ఆచారి, రామాచారి, కురుమూర్తి ఆచారి, తదితరులు ఉన్నారు.

అయిజలో భారీ చోరీ

చోరీ జరిగిన షాపు

అయిజ జూలై 12, ప్రభాతవార్త: పట్టణలోనీ పులికల్ రోడ్డు సమీపంలో గల జయలక్ష్మి ఏజెన్సీలో శుక్రవారం అర్ధరాత్రి భారీ చోరీ జరిగింది. షాప్ యజమాని వినయ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం గుర్తు తెలియని వ్యక్తులు షాపు డోర్ ని పగలగొట్టి షాప్‌లో గల 20 కాటన్ల సిగరెట్ బాక్సులు తీసుకెళ్లారని వీటి విలువ సుమారు 12 లక్షల రూపాయలు ఉంటుందని తెలిపారు ఈ విషయంపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఎస్సై శ్రీనివాస రావు షాపును తనిఖీ చేశారు అనంతరం సీసీ ఫుటేజ్ ని పరిశీలించి నలుగురువ్యక్తులు వచ్చినట్లు సిసి ఫుటేజ్‌లో గుర్తించారు దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వారు తెలిపారు.

ఆలయాలను దర్శించుకున్న ప్రముఖులు

మానవపాడు, జూలై 12 ప్రభాతవార్త: ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కుసుమ కుమార్, ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్‌తో కలిసి అలంపురం శ్రీ జోగులాంబ బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయాలను శనివారం దర్శించుకున్నారు. వారికి ఆలయ అధికారులు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.అనంతరం ఉభయ ఆలయాల్లో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.ఆలయాల దర్శనానికి వచ్చిన వీరికి స్థానిక కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు.

ఏపీ హైకోర్టు జడ్జి పూజలు: దక్షిణ కాశిగా విరాజిల్లుతున్న ఐదవ శక్తిపీఠం అలంపూర్ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి వెంకట జ్యోతిర్మయి ప్రతాప్ దంపతులు శనివారం దర్శించుకున్నారు. వారికి ఆలయ మర్యాదలతో ఆలయ అధికారులు సాదరంగా స్వాగతంపలికారు.అనంతరం బాల బ్రహ్మేశ్వర స్వామికి అభిషేకాలు, జోగులాంబ అమ్మవారికి కుంకుమార్చనలు వంటి పలు పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

టాస్క్ శిక్షణా కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై12, ప్రభాతవార్త: మహబూబ్‌నగర్ పట్టణంలోని రైల్వే స్టేషన్ వద్ద ఉన్న టాస్క్ శిక్షణా కేంద్రాన్ని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా టాస్క్ శిక్షణా కేంద్రంలో శిక్షణ పొందుతున్న విద్యార్థులతో ఆయన మాట్లాడారు. విద్యార్థులను అడిగి శిక్షణ గురించి వివరాలు తెలుసుకున్నారు.టాస్క్ శిక్షణా కేంద్రంలో ఇచ్చే శిక్షణ చాలా ఉపయోగపడుతుంది అని అందరూ సద్విని యోగం చేసుకోవాలని విద్యార్థులకు చెప్పారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, అజ్మత్ అలి, సంజీవరెడ్డి, టాస్క్ సిబ్బంది సతీష్ కుమార్ పాల్గొన్నారు.

పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి పదవులు వస్తాయి

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడిన వారిని పార్టీ ఎప్పుడు నిరక్ష్యం చేయ దని తగిన ప్రాధాన్యత ప్రకారం పదవులు కల్పిస్తామని కార్యకర్తలకు హామీ ఇచ్చారు.అర్హులైన వారందరికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఓబిసి సెల్ ప్రెసిడెంట్ నల్లారెడ్డి, మధుసూదన్ బాబు,పట్టణ అధ్యక్షుడు మహ్మద్ ఇసాక్, గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాసులు, అలంపూర్ మార్కెట్ చైర్మన్ దొడ్డప్ప,బల్గేర నారాయణ రెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు నాగ శిరోమణి, గట్టు క్రిష్ణ,గౌస్, గోనుపాడు శ్రీనివాస్‌గౌడ్, పెద్దపల్లి అల్వాల రాజశేఖర్ రెడ

చెరకు రైతులకు అందుబాటులో ఎరువులు

◆ కృష్ణవేణి చెరుకు సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కే రాజన్న

ఆత్మకూర్ జూలై12, ప్రభాతవార్త: ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా పరిధిలోని చెరుకు రైతులకు ప్రస్తుత వర్షాకాల సీజన్లో చెరుకు పంటను కాపాడుకునేందుకుగాను ఆత్మకూర్ చిరుకు ఫ్యాక్టరీ నందు రైతులకు ఎరువులు అందుబాటులో ఉన్నాయని కృష్ణవేణి చెరుకు రైతు సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు రాజన్న వెల్లడించారు. ఈ మేరకు ఆయన శనివారం రోజు విలేకరులతో మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా చెరుకు రైతులు పెద్ద ఎత్తున ప్రస్తుత సీజన్ లో సాగు చేసిన నేపథ్యంలో రైతులకు అందుబాటులో ఎరువులను ఉంచాలంటూ యాజమాన్యానికి విజ్ఞప్తి చేయడంతో ఉమ్మడి జిల్లాలోని ఆత్మకూర్, శాంతినగర్ చెరుకు ఫ్యాక్టరీల కార్యాలయాల యందు ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రస్తుత వర్షాకాలం చెరుకు పంటను వేరు పురుగు తీవ్రంగా నష్టం చేస్తున్న విషయాన్ని దృష్టిలో ఉంచుకొని యాజమాన్యం తక్షణమే స్పందించి వేరు పురుగు నివారణ కోసం ఎరువులను అందుబాటులో ఉంచారని సంబంధిత రైతులు ఎరువులు కొనుగోలు చేసి చెరుకు పంటను కాపాడుకోవాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

భూత్పూర్ కాంగ్రెస్ నేత ఔదార్యం

బాధితుడు రవికుమార్‌కు రూ.లక్ష ఆర్థిక సహాయం అందిస్తున్న లిక్కి నవీన్‌గౌడ్

భూత్పూర్, జూలై 12, ప్రభాతవార్త: కష్టాల్లో ఉన్నవారికి ఆపన్నహస్తం అందించే నాయకులు కొందరే ఉంటారు.అయ్యో పాపం అంటారే తప్పా అక్కున చేర్చుకునే నాథుడే కరవైన ఈ రోజుల్లో పరుల కష్టమే తన కష్టంగా భావించి ఆర్థిక సహాయం అందించేవారు కొందరే ఉంటారు.ఇలాంటివారిలో భూత్పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్ ఒకడని చెప్పాలి.భూత్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని అమిస్తాపూర్‌కు చెందిన రవికుమార్ అనే వైద్య విద్యార్థి గత కొన్నేళ్లుగా కిడ్నీ సంబంధ వ్యాధితో బాధపడుతున్నాడని తెలిసి శుక్రవారం లిక్కి నవీన్‌గౌడ్ బాధితుడైన రవికుమార్ ఇంటికి నవీన్‌గౌడ్ స్వయంగా వెళ్లి తన వంతు సహాయంగా రు.లక్ష ఆర్థిక సహాయం అందించారు.పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్ ఔదార్యత్వాన్ని పలువురు ప్రశంసించారు.

అంజనేయస్వామి ఆలయాలనికి కేసిరెడ్డి విరాళం

భూత్పూర్, జూలై 12, ప్రభాతవార్త : అంజనేయ దేవాలయానికి తన వంతు సహాయంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి శనివారం భూత్పూర్ మండలం కొత్తమొల్గర గ్రామంలోని అంజనేయ స్వామి ఆలయానికి తన వంతు విరాళంగా రు.50వేలు గ్రామ పెద్దలు,ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రవీందర్‌రెడ్డి, రాంరెడ్డి, వెంకటేష్, తమన్నగౌడ్,మాస గౌడ్,దెంది లక్ష్మికాంత్‌రెడ్డి,రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమ్మె కాలం వేతనం చెల్లించాలి

● కేజీబీవీ, యుఆర్ఎస్, ఎస్ఎస్ఎ ఉద్యోగులు

ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో సభ్యత్వం అందజేస్తున్న యుటిఎఫ్ నాయకులు

వనపర్తి, జూలై12 ప్రభాతవార్త: కేజీబీవీ, యుఆర్ఎస్ ,ఎస్ఎస్ఎ ఉద్యోగులు చేసిన సమ్మెకాలానికి వేతనం చెల్లించాలని టిఎస్‌యుటిఎఫ్ వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి డి. కృష్ణయ్య డిమాండ్ చేశారు.శనివారము వనపర్తి పట్టణంలోని కేజీబీవీ, యుఆర్ఎస్, ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల బాలికల పాఠశాలలో యుటిఎఫ్ ఉపాధ్యాయులతో సభ్యత్వ నమోదు చేయించారు. ఎస్ఎస్ఏ ఉద్యోగులు తమకు ఉద్యోగ భద్రత కల్పించి, బేసిక్ పేఇవ్వాలని డిమాండ్ చేస్తూ జనవరిలో 28 రోజులు సమ్మె చేశారని వారి న్యాయమైన సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చి సమ్మెను విరమింప చేసిన ప్రభుత్వం 7 నెలలైనా వేతనం ఇవ్వకపోవడం శోచనీయమన్నారు. కేజీబీల్లో కేర్ టేకర్‌ను , నియమించాలని,హెల్త్ కార్డులను మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా గురుకుల పాఠశాలలో ఏక రూపటైంటేబుల్ ను ప్రకటించి,విద్యార్థులకు సిబ్బంది న్యాయం చేయాలని ఆయన కోరారు.010 జీతాలుచెల్లించి, హెల్త్ కార్డులను అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి తిమ్మప్ప,కార్యదర్శి ఎండి హమీద్, ఆర్.రాముడుగౌడ్, మల్లికార్జున్ పాల్గొన్నారు.

సిఐటియు జిల్లా మహాసభ ఏర్పాట్ల పరిశీలన

సభా స్థలాన్ని పరిశీలిస్తున్న సిఐటియు నాయకులు

పెబ్బేరు, జూలై 12 ప్రభాతవార్త : సెంటర్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ వనపర్తి జిల్లా 4వ మహాసభలు పెబ్బేరు పట్టణంలో జూలై 14,15 తేదీలలో సహారా ఫంక్షన్ హాల్లో నిర్వహించడం జరుగుతుంది. 14వ తేదీన భారీర్యాలీ, బహిరంగసభ ఉంటుంది. ఈ సభకు సిఐటియు రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు చుక్క రాములు, పాలడుగు భాస్కర్, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జయలక్ష్మి, జిల్లాలో సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులు, స్కీమ్ వర్కర్స్ వేలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని ఆహ్వాన సంఘం గౌరవ అధ్యక్షులు ఎండి జబ్బార్, ఆహ్వాన సంఘం సలహాదారుడు జి.బాలయ్య, జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు, రైతుసంఘం జిల్లా అధ్యక్షులు డి.బాల్‌రెడ్డి, ఆవాజ్ జిల్లా కార్యదర్శి పెద్దకాజా, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రమేష్, రైతు సంఘం నాయకులు భాస్కర్, ఆహ్వాన సంఘం నాయకులు వీరస్వామి వారు పిలుపునిచ్చారు. 14,15వ తేదీలో జరగబోయే బహిరంగ సభ, ప్రతినిధుల సభ హాలును ఆహ్వాన సంఘం నాయకులు పరిశీలించడం జరిగింది.

ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్‌కి ఘన స్వాగతం

ఎర్రవల్లిలో ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జికు స్వాగతం పలికి గజమాలతో సత్కరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

ఇటిక్యాల, జులై 12 ప్రభాతవార్త: రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి మహబూబనగర్ జిల్లాకు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా కుసుమ కుమార్‌ను నియమించింది.తొలిసారిగా శనివారం గద్వాల జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశానికి ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కుసుమ కుమార్, నల్గొండ జిల్లా ఇన్చార్జి ఏఐసీసీ కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ హైదరాబాదు నుండి బయలుదేరగా శనివారం ఉదయం మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తాలో మండల స్థానిక నేతలు జోగులాంబ ఆలయ కమిటీ ధర్మకర్తజోగుల సరస్వతి,మాజీ సర్పంచ్ జోగులరవి, సీనియర్ నాయకుడు లక్ష్మినారాయణ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, జిల్లా కార్యదర్శి శ్యాంసుందర్ రావ్ తదితరులు వారికి ఘనస్వాగతం పలికి అనంతరం గజమాలతోవారిని సత్కరించారు. అక్కడినుండి జోగులాంబ బాలబ్రహ్మేశ్వర స్వామి దర్శనానికి బయలుదేరారు.స్వాగతం పలికిన వారిలో కాంగ్రెస్ పార్టీనాయకులు నర్సింహులుయాదవ్, సుందర్,పెద్దలక్ష్మన్న, భాస్కర్‌రెడ్డి,బజారన్న పాల్గొన్నారు.

కొత్తపల్లి బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేసిన మంత్రి

బిటి రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి

ఊట్కూర్, జూలై 12 ప్రభాతవార్త : ఊట్కూర్ మండలంలోని కొత్తపల్లి గ్రామానికి ఒక కోటి తొంబై లక్షల రూపాయలతో నూతనంగా బీటీ రోడ్డు నిర్మాణానికి తెలంగాణ రాష్ట్ర పశు సంవర్ధక, డైరీ డెవలప్‌మెంట్, క్రీడలు యువజన సర్వీసులు మరియు మత్స్యశాఖ మంత్రివర్యులు డా. వాకిటి శ్రీహరి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం రెండు సార్లు ఈ రోడ్డు పేరు చెప్పి ఓట్లు వేయించుకుని, రోడ్డు వెయ్యకుండా మోసం చేశారని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు కొత్తపల్లి గ్రామానికి రూ. 1కోటి 90 లక్షలతో రోడ్డు వేయిస్తున్నామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ మంజూరు పత్రాలను అందజేస్తూ, గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నామని అన్నారు. దానికి గ్రామ ప్రజలు కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు 42శాతం రిజర్వేషన్‌పై సర్వత్రా హర్షం

- భూత్పూర్‌లో సంబురాలు నిర్వహించిన కాంగ్రెస్ శ్రేణులు, బీసీలు - సీఎం, మంత్రులు, ఎమ్మెల్యే చిత్రపటాలకు క్షీరాభిషేకాలు

భూత్పూర్, జులై 12, ప్రభాతవార్త: రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కులగణన చేపట్టి బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఖరారు చేసి ఆర్డినెన్స్ జారీతో సీఎం రేవంత్‌రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికలకు పోవడం హర్షం పతగ్గ అంశమని పేర్కొంటూ శనివారం భూత్పూర్ చౌరస్తాలో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,బీసీనేతలు హర్షం వ్యక్తం చేస్తూ సంబురాలు నిర్వహించారు.పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డిల ఆధ్వర్యంలో నాయకులు,కార్యకర్తలు సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు వాకిటి శ్రీహరి,పొన్నం ప్రభాకర్‌లతో పాటు దేవరకద్ర ఎమ్మెల్యే గవినోళ్ల మధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్)ల చిత్రపటాలకు క్షీరాభిషేకాలు నిర్వహించారు.సీఎం రేవంత్‌రెడ్డి,ఎమ్మెల్యే జీఎంఆర్‌లు జై అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రేకులపాటి భూపతిరెడ్డి,మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పద్మమ్మ,మండల

సీఎం,మంత్రులు,ఎమ్మెల్యే చిత్రపటాలకు క్షీరాభిషేకాలు నిర్వహిస్తున్న దృశ్యం

ఎస్టీ సెల్ అధ్యక్షుడు హరియా నాయక్,ఎస్సీ సెల్ అధ్యక్షుడు రావులపల్లిమొల్గర నర్సింహులు,పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మందడి నర్సింహ్మారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి లిక్కి విజయ్‌కుమార్‌గౌడ్‌లతో పాటునాయకులు ఎర్రవాపు నర్సింహులు,ఎల్పటి వెంకటేష్, తమన్నగౌడ్, రవీందర్‌రెడ్డి.కెండ్యాల నరేందర్,లక్ష్మియ్య, సాబేర్,ఆఫ్రోస్, రాంరెడ్డి,కిట్టురెడ్డి,టీవీరెడ్డి, మాసగౌడ్,నేనావత్ వెంకటేష్, దెంది లక్ష్మికాంత్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, వెంకటేష్ ఇతర నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

బీసీ రిజర్వేషన్‌పై హర్షం వ్యక్తం చేసిన రాష్ట్ర ఓబిసి వైస్ చైర్మన్

దేవరకద్ర, జూలై 12 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 రిజర్వేషన్లు కల్పిస్తూ ఆర్డినెన్స్ తీసుకుని రావాలని నిర్ణయం తీసుకోవడం పట్ల టీపీసీసీ ఓబీసీ రాష్ట్ర వైస్ చైర్మన్ టిసి శ్రీనివాస్ ముదిరాజ్ హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈదశలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల వేలాదిమంది బీసీ ప్రజాప్రతినిధులకు అవకాశం లభించనుందన్నారు. ప్రజాస్వామ్యానికి ఇది నిజమైన గౌరవం అన్నారు. బీసీల అభివృద్ధికి అణగారిన వర్గాల సామాజిక అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు సరైన అవకాశాలు కల్పించేందుకు ఈ నిర్ణయం ఎంతో మేలు చేస్తుందన్నారు. బీసీలకు రిజర్వేషన్లు చట్టబద్ధం చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్‌గౌడ్, ఉపముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీహరి, బీసీ కార్పొరేషన్ చైర్మన్ శ్రీకాంత్‌గౌడ్, రాష్ట్ర వైస్ చైర్మన్ టిసి శ్రీనివాస్ ముదిరాజ్ బీసీ నాయకులు అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

కాంగ్రెస్ పార్టీవి కామారెడ్డి డిక్లరేషన్‌ను కప్పిపెట్టే డ్రామాలు

● 42 శాతం బిసి రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలి ● బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్

వనపర్తి, జూలై12 ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీవి కామారెడ్డి డిక్లరేషన్‌ను కప్పిపెట్టే డ్రామాలు ఆడుతోందని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ పట్టణ అధ్యక్షులు పలుస రమేష్ గౌడ్, జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్లఅశోక్ ఘాటుగా విమర్శించారు. శనివారం నిరంజన్ రెడ్డి స్వగృహంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశములో వారు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో బిసిల ఓట్లు కొల్లగొట్టేందుకు కాంగ్రెస్ పార్టీ ఆర్డినెన్స్ అంటూ మరోసారి మోసం చేస్తుందని ఆర్డినెన్స్ ద్వారా 42 శాతం రిజర్వేషన్లు అమలు అయ్యేటట్లు ఉంటే అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్రానికి ఎందుకు పంపిందని ఎద్దేవా చేశారు. 50శాతం బిసి జనాభా దాటితే తమిళనాడు తరహాలో 9వ షెడ్యూల్లో చేర్చి రాజ్యాంగ సవరణ చేయాలని మీ లెక్కల ప్రకారం 42శాతం రిజర్వేషన్లు ఉన్నపుడు ఎందుకు చట్టబద్ధత కల్పించడం లేదని గట్టు యాదవ్ ప్రశ్నించారు. రాజ్యాంగ సవరణ,పార్లమెంట్ ఆమోదం తర్వాతనే బి.సి. రిజర్వేషన్లు అమలు అవుతాయని తెలిసి కాంగ్రెస్ పార్టీ బి.ఆర్.ఎస్ పార్టీని బదనాం చేయడానికి కొత్త నాటకానికి తెరలేపిందని ఆరోపించారు. కార్మిక,రైతు చట్టాలకు చట్టబద్ధత కలిపించినట్లుగానే బిసి రిజర్వేషన్లు 42శాతానికి చట్టబద్ధత కల్పించి స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలని గట్టు యాదవ్ డిమాండ్ చేశారు. పలుస రమేష్ గౌడ్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో 50శాతం పైగా బి.సిలు పోటీచేస్తున్నారని వారు విధులు,నిధులు లేక ఉత్సవవిగ్రహాలుగా మిగిలిపోతున్నారని ఆవేదనవ్యక్తం చేశారు. ఇప్పటికైనా 90 శాతము స్థానిక సంస్థలలో బి.సి,ఎస్.సి,ఎస్.టి, మైనార్టీ, దళితులు ప్రాతినిధ్యం

సమావేశంలో మాట్లాడుతున్న బిఆర్ఎస్ నాయకులు

వహిస్తున్నారని వారికి సరైన విధులు, నిధులు,కార్యాలయాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో కూడా 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని రమేష్‌గౌడ్ డిమాండ్ చేశారు. అనంతరం నంది మల్ల.అశోక్ మాట్లాడుతూ కామారెడ్డి డిక్లరేషన్ నుండితప్పించు కొనిబి.సిల ఓట్లు దండుకునేందుకు కాంగ్రెస్ పార్టీ కుయుక్తులు, కుట్రలు పన్నుతోందని ఆరోపించారు.రాజ్యాంగ సవరణ,పార్లమెంట్ ఆమోదంతో 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పిం చి ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు కాంగ్రెస్ పార్టీ మోస పూరిత విధానాల పట్లబి.సి.నాయకులు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, గొర్లకాపరుల జిల్లా మాజీ అధ్యక్షులు కురుమూర్తి యాదవ్, మార్క్ ఫెడ్ డైరెక్టర్ విజయ్ కుమార్ మండల పార్టీ అధ్యక్షులు వనంరాములు, వేణు యాదవ్,బొల్లెద్దుల బాలరాజు,పృథ్వీనాథ్, కర్రెస్వామి, వడ్డే. ఈశ్వర్, కడుకుంట్ల శ్రీను, జోహేబ్ హుస్సేన్,చిట్యాల. రాము, టి.నురేష్,గుంటి.కృష్ణ,వంశీ,మెంటేపల్లి.రామకృష్ణ,భగవంత్ యాదవ్, సవాయిగూడెం రామకృష్ణ, తోట శ్రీను పాల్గొన్నారు.

పార్లమెంటులో 42 శాతం బీసీ రిజర్వేషన్ల కోసం పోరాడాలి

● బీసీలపై కపట ప్రేమ చూపుతున్న కాంగ్రెస్ పార్టీ
● బీఎస్పీ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆకేపోగు రాంబాబు

ఇటిక్యాల, జూలై12 ప్రభాతవార్త: 42శాతం రిజర్వేషన్ల పెంపు తో బీసీ సమాజాన్ని ఏవిధంగా చట్టసభల్లోకి తీసుకెళ్తారని బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆకేపోగు రాంబాబు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. శనివారం ఎర్రవల్లిలో జోగులాంబ గద్వాల జిల్లా బిఎస్పి పార్టీ జిల్లా అధ్యక్షులు రాంబాబు నాయకులతో కలిసి సమావేశంలో మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రభుత్వం తీసుకొచ్చిన 42 శాతం రిజర్వేషన్ల పెంపుతో బీసీ సమాజం తమ నాయకులను పార్లమెంటు, అసెంబ్లీలోకి ప్రజాప్రతినిధులను ఎన్నుకోలేరని అదేవిధంగా చట్టాలను తయారు చేయలేరన్నారు. చట్టాలను తయారు చేయ డానికి వీలుగా విధివిధానాలను బీసీల ముందు బూచిగా చూపిస్తున్నారని ప్రభుత్వాన్ని విమర్శించారు. బీసీలను ప్రజాప్రతి నిధులుగా ఎన్నుకోలేని రిజర్వేషన్ల వల్ల ఉపయోగం లేదన్నారు. 42శాతం రిజర్వేషన్ల పెంపు ద్వారా ఎన్నికయ్యే పదవులు జిల్లా కలెక్టర్ తొలగిస్తే పోయే పదవులని అధికారులు తొలగిస్తే పోయే పదవుల వల్ల బీసీ సమాజానికి ఏ విధంగా న్యాయం జరుగుతుందో ప్రజలకు రాష్ట్రప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.స్థానిక ఎన్నికలకే బిసిలను

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా బిఎస్పి పార్టీ అధ్యక్షులు రాంబాబు

పరిమితం చేయడానికి మాత్రమే రిజర్వేషన్‌ల పెంపు నిర్ణయంను రాష్ట్ర ప్రభుత్వం తీసుకుందని బిసిలను నష్టపరిచే విధానాలను కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తుందన్నారు. బిసిల అభివృద్ధి పట్ల న్యాయ బద్ధంగా రావలసిన వాటాపై ప్రభుత్వం మోసం వహిస్తుందని బీసీలపై కాంగ్రెస్‌కపటప్రేమను చూపుతోందని.బీసీ సమాజంపై ప్రభు త్వంకు చిత్తశుద్ధిఉంటే పార్లమెంట్‌లో బిల్లు తీసుకరావడానికి కేంద్రంపై పోరాటంచేయాలని డిమాండ్ చేశారు. రిజర్వేషన్‌ల పెంపుతో బీసీసమాజం మోసపోవద్దని బీసీ సమాజానికి విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు మణికుమార్, జిల్లా కోశాధికారి సవారన్న,ఎర్రవల్లి మండల అధ్యక్షుడు రాముడు,సీనియర్‌నాయకులు బుచ్చన్న, బీమన్నలు పాల్గొన్నారు.

పెండింగ్‌లో ఉన్న డ్రైవర్ల బిల్లులను వెంటనే చెల్లించండి

నవాబుపేట, జూలై12 ప్రభాతవార్త: తెలంగాణ ఫోర్‌వీలర్ డ్రైవర్స్ హయ్యర్ వెహికల్ అసోసియేషన్ డ్రైవర్లకు చాలా రోజుల నుండి పెండింగ్ బిల్లులు ఉన్నాయి. అలాగే చాలా డిపార్టుమెంట్‌లో 34 నెలలు, 30నెలలు, 24నెలలు, 14 నెలలు అలాగే అన్ని డిపార్ట్మెంట్లో పెండింగ్లో ఉన్న బిల్స్ ప్రభుత్వము వెంటనే క్లియర్ చేయాలని సమావేశంలో మాట్లాడడం జరిగింది. అలాగే 2017 జులై మాసంలో 33 వేల జీవో వచ్చింది ఇప్పటివరకు 2025 జూలై 12వ తారీకు వరకు అదే జీవో కొనసాగిస్తుంది. కానీ డీజిల్ రేట్లు వాహనానికి సంబంధించింది ఏర్పాటు స్పేర్ పార్ట్స్ అన్ని ధరలు జరిగినాయి. కానీ మాకు వచ్చిన జీవో మాత్రం మా బిల్లు మాత్రం ఇప్పటివరకు పెరగలేదు. దానిపై ప్రభుత్వం మొన్ననే క్యాబినెట్లో పెండింగ్ బిల్లుల గురించి అలాగే పెంచే బిల్లు గురించి మాట్లాడడం జరిగింది. ఇప్పటివరకు ఏమాత్రం ప్రభుత్వం మా

బిల్లులు రిలీజ్‌చేయలేదు. దాని నిమిత్తం శనివారం డ్రైవర్ల మీటింగ్ పెట్టుకోవడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ ఖాదర్‌జిల్లా జనరల్ సెక్రెటరీ ధర్మానాయక్ జిల్లా ఉపాధ్యక్షుడు టు రమేష్ నాయక్, అడిషనల్ సెక్రటరీ ఎండి కరీం,ఈసీ నెంబర్ జి.నిరంజన్, కె. కేశవులు, ఎండి దస్తగిరి, ఆంజనేయులు గౌడ్, ఎండి నజీర్,విజయ్ కుమార్, గోవర్ధన్, రాఖీ ఉన్నారు.

కారు అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

ఉప్పునుంతల, జూలై 12 ప్రభాతవార్త : అచ్చంపేట కారు, జీపు డ్రైవర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా శంకర్, ఉపాధ్యక్షులు మోతి రామ్, ప్రధాన కార్యదర్శులు కపిలవాయి రజనీకాంత్, శివకుమార్, పి.వెంకటేశ్వర్లు, ప్రధానకార్యదర్శులు ఎండి జానీ, కర్ణాకర్, పర్వతాలు, గాలి మోడీ రాము, కార్యవర్గ సభ్యులుగా కే.రమేష్, ఎస్.వెంకటేశ్వర్లు, శ్రీరామ్,లింగమయ్య,మల్లేష్, శేఖర్, సైదులు, శంకరయ్య, శేఖర్, సమీర్, శీను, మల్లేష్, హరికృష్ణలు ఎన్నికయ్యారు.

కారు, జీపు డ్రైవర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

ఘనంగా గ్రామదేవతల బోనాల పండగ

పూజలు నిర్వహిస్తున్న గ్రామస్తులు

నవాబుపేట, జూలై12 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని చాకలపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ చంద్రశేఖర్, గ్రామ ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో శనివారం బోనాల పండుగ భాగంగా గ్రామ దేవతలకు పూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించారు. ప్రతి ఇంటి నుండి మహిళలు బోనాలు డప్పు చప్పులతో భాజా భజంతీలతో యువకులు గ్రామస్తులు నృత్యాలు చేస్తూ ఊరేగింపుగా ఆలయానికి వచ్చి భక్తులు వారి దీప, ధూప నైవేద్యాలను సమర్పించుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

విచ్చలవిడిగా గుట్కా అమ్మకాలు

● పట్టించుకోని అధికారులు

మద్దూర్, జూలై 12 ప్రభాతవార్త: నారాయణపేట జిల్లా మద్దూర్ పట్టణ కేంద్రంలో విచ్చలవిడిగా గుట్కా అమ్మకాలు కొనసాగుతున్న సంబంధిత శాఖ అధికారులు చూసీచూనట్లుగా వెళ్లిపోతున్నారని విశ్వాసనీయ సమాచారం. కర్ణాటక రాష్ట్రం నుంచి మద్దూర్‌కు పెద్ద ఎత్తున గుట్కాలు సరఫరా చేస్తున్న ఏ ఒక్క అధికారి కూడా పట్టించుకోవడంలేదని పలువురు అంటున్నారు.మద్దురులో ప్రముఖంగా ఒక కిరాణా షాప్‌ను అడ్డాగా మార్చుకొని హోల్‌సేల్ ధరలకు గుట్కాలు పంపిణీ చేస్తున్నారు. సంబంధిత అధికారులకు మామూలు ముట్టడం వలన ఏమాత్రం పట్టించుకోవడం లేదు. గుట్కా తినడం వలన యువత నోటి క్యాన్సర్ ద్వారా రోడ్డున పడుతున్నారు. ఇలా ఎన్నో కుటుంబాలు ఆగమాగం అయి ప్రతి రోజు పూట గడవడం కష్టమైందని కొందరు మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మాఫియాను అరికట్టే నాధుడు లేడా అని కొంతమంది మహిళామణులు ఆవేదన చేశారు.మద్దూర్‌లో హోల్ సేల్ గుట్కా అమ్మకాలు ఓ ప్రముఖ షాపు యజమాని ప్రతినెల సంబంధిత శాఖ అధికారులకు మామూలు ముట్ట చెప్పడం వలన మూడు పువ్వులు ఆరు కాయలుగా ఈ వ్యాపారం కొనసాగుతుంది.రాష్ట్ర ప్రభుత్వం గుట్కాఅమ్మకాలు అమ్మవద్దని నిషేధించిన ఎందుకు అమ్ముతున్నారని అధికారులను సూటిగా ప్రశ్నిస్తున్నారు. కొందరు ఇప్పటికే మద్దూర్‌లో చాలామంది గుట్కాల నుంచి నోటి క్యాన్సర్ ద్వారా చనిపోయిన సంఘటన చాలా ఉన్నాయని పలువురు అంటున్నారు. సంబంధిత శాఖ అధికారులు స్పందించి వెంటనే తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

బొచ్చె చిక్కింది

20 కేజీల చేప

మానవపాడు, జూలై 12 ప్రభాతవార్త: కృష్ణానది జలాశయంలో శనివారం వలకు పెద్ద చేప చిక్కింది. జోగులాంబ గద్వాల జిల్లా ఉండవల్లి మండలం మార మునగాల గ్రామానికి చెందిన వెంకట రాముడు సమీపంలోని కృష్ణా నదిలో చేపల వేటకు వెళ్ళాడు. అతని వలకు 20 కేజీలు పెద్ద బొచ్చె చేప చిక్కింది. ఇటీవల కాలంలో ఇంత పెద్ద చేప దొరకడం ఇదే మొదటిసారి అని అతను తెలిపాడు. ఈ పెద్ద చేపను మానవపాడుకు చెందిన యువకులు అధిక ధరతో కొనుగోలు చేశారు.

16 లక్షల ఎక్స్ గ్రేసియా అందించిన ఎస్పీ

బాధిత కుటుంబానికి చెక్కును అందజేస్తున్న ఎస్పీ శ్రీనివాసరావు

గద్వాల టౌన్, జూలై12, ప్రభాతవార్త: రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పోలీసు కుటుంబానికి 16 లక్షల ఆర్థిక భద్రత ఎక్స్‌గ్రేషియా చెక్‌ను జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస్‌రావు అందజే

ఆధ్యాత్మిక ఆలయాల ఖిల్లా సిద్దిపేట జిల్లా

-సిద్దిపేటలో ఏ కార్యక్రమం చేపట్టినా సిద్ధిస్తుంది

-మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు



గురుపూజోత్సవ కార్యక్రమంలో మాట్లాడుతున్న హరీష్‌రావు

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:

ఆధ్యాత్మిక ఆలయాల ఖిల్లా సిద్దిపేట జిల్లా...సిద్దిపేటలో ఏ కార్యక్రమం చేపట్టినా సిద్ధిస్తుందని మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని బైరిఅంజయ్యగార్డెన్‌లో హనుమాన్ పీఠాధిపతి దుర్గాప్రసాద్ స్వామివారి గురుపూజోత్సవంలో శనివారం పాల్గొని మాట్లాడారు. మనిషికి దైవస్మరణ, గురుపూజలో ఉన్న సంతృప్తి, ఆనందం ఎందులో ఉండదన్నారు. ప్రపంచంలో అత్యధిక హనుమాన్ మాలధారణ చేసే భక్తులు ఎక్కడ ఉన్నారంటే సిద్దిపేటలో ఉన్నారంటూ గురూజీ దుర్గాప్రసాద్ అన్నారు. కోటి హనుమాన్ చాలీసా సిద్దిపేట నుంచి ప్రారంభం కావడం సంతోషంగా ఉందన్నారు. బంగారుమైసమ్మ ఆశీస్సులు అందరిపై ఉండాలని మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని కెసిఆర్‌నగర్ డబుల్‌బెడ్ రూంలలో శనివారం నిర్వహించిన బంగారు మైసమ్మ బోనాల ఉత్సవాల్లోపాల్గొని అమ్మవారికి పూజలుచేసి మాట్లాడారు. సిద్దిపేటలోని డబుల్‌బెడ్‌రూం ఇళ్లు దేశానికి ఆదర్శంగా నిలిచాయన్నారు. ప్రతి ఇంటిముందు చెత్తాచెదారం ఉండొద్దని, ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిషేధించాలన్నారు. ఆయనవెంట బిఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

ఎస్ఐలను మర్యాదపూర్వకంగా కలిసిన బిఆర్ఎస్ నేతలు

బదిలీపై వెళ్తున్న ఎస్ఐ మహేష్‌ను సన్మానిస్తున్న దృశ్యం

హుస్నాబాద్ టౌన్, జూలై 12, ప్రభాతవార్త:

హుస్నాబాద్ నూతన ఎస్ఐగా బాధ్యతలు తీసుకున్న లక్ష్మారెడ్డిని శనివారం బిఆర్ఎస్‌పార్టీ మండల అధ్యక్షులు గంగం మధన్‌మోహన్‌రెడ్డి, మాజీ మార్కెట్‌కమిటీ చైర్మెన్ ఎడబోయిన తిరుపతిరెడ్డిల ఆధ్వర్యంలో బిఆర్ఎస్‌పార్టీ శ్రేణులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఇక్కడ గతంలో విధులునిర్వహించి సిద్దిపేటకు బదిలీపై వెళ్తున్న ఎస్ఐ తోట మహేష్‌ను కలిసి శాలువాతో సత్కరించి వీడుకోలు పలికారు. ఎస్ఐలను కలిసిన వారిలో సీనియర్ నాయకులు బొల్లి శ్రీనివాస్, కూతాటి విజయ్‌భాస్కర్‌తో పాటు తదితరులు ఉన్నారు.

అన్నిప్రాంతాలలో పోటీకి సిద్ధంగా ఉన్నాం

-సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి

మాట్లాడుతున్న చాడ వెంకటరెడ్డి

హుస్నాబాద్ రూరల్, జూలై 12, ప్రభాతవార్త:

వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ బలంగా ఉన్న అన్ని ప్రాంతాలలో సర్పంచ్, ఎంపిటిసిలు, జడ్పిటిసిలుగా పోటీచేసేందుకు సిద్ధంగా ఉన్నామని సిపిఐ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని అణభేరి సింగిరెడ్డిల అమరుల భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. చట్టసభల్లో కమ్యూనిస్టులు ఉంటేనే అర్థం ఉంటుందని, సమస్యలపరిష్కారం కమ్యూనిస్టులతోనే సాధ్యమౌతుందని పేర్కొన్నారు. ఈనెల 16వ తేదీన సిపిఐపార్టీ జిల్లా మహాసభలు హుస్నాబాద్‌లోనే నిర్వహించబోతున్నామని పేర్కొన్నారు. సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి మంద పవన్, రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేష్, సీనియర్ నాయకులు కోమటి సత్యనారాయణ, ఎడల వనేష్, కొమ్ముల భాస్కర్, వేల్పుల శ్రీనివాస్, ముంజ గోపి, అందె అశోక్, యాద పద్మ, సుదర్శనచారి, జేరిపోతుల జనార్థన్(జెజె) తోపాటు తదితరులు ఉన్నారు.

నిరుపేదల సంక్షేమానికి సర్కారు కృషి

-కాంగ్రెస్ నాయకులు హరికృష్ణ, అత్తు

భూమిపూజ చేసి మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

సిద్దిపేట అర్బన్, జూలై 12, ప్రభాతవార్త:

కులగణన చేసి బిసి రిజర్వేషన్లు అమలు చేస్తామని ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం 42శాతం బిసి రిజర్వేషన్ అమలుచేసి చూపిస్తున్న ఘనత సిఎం రేవంత్‌రెడ్డికే దక్కుతుందని సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పూజల హరికృష్ణ, సిద్దిపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి.ఇమామ్(అత్తు)లు అన్నారు. జిల్లా కేంద్రంలోని 14వ వార్డులో శనివారం పార్టీ నాయకులు అలకుంట మహేందర్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్దిదారులతో కలిసి ఇళ్ల నిర్మాణాలకు భూమి పూజ చేసి వారు మాట్లాడారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతిహామీని సిఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో దశలవారీగా అమలు చేయడం జరుగుతుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరుచేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు లక్ష్మీ, గయాజుద్దీన్, సనా రజిత, శ్రీకాంత్, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

శాకాంబరిగా కన్యకాపరమేశ్వరి

కొండపాక, జూలై 12, ప్రభాతవార్త:

కుకునూరుపల్లి మండల కేంద్రంలో శనివారం ఆషాఢమాసం సందర్భంగా ఆర్యవైశ్య మహిళావిభాగం, ఉమ్మడికొండపాక మండల వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఉమామహేశ్వరస్వామి దేవాలయంలోని వాసవీకన్యకాపరమేశ్వరీ మాతకు శాకాంబరి ఉత్సవాలు నిర్వహించారు. అదేవిధంగా సామూహిక పారాయణం, సామూహిక గోరింటాకుసంబరాలు ఘనంగా నిర్వహించారు. అమ్మవారిని కూరాగాయలతో అలంకరించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య విభాగం అధ్యక్షురాలు స్రవంతి, రమ్య అధ్వర్యంలో ఉత్సవ కార్యక్రమాలు నిర్వహించారు.

బర్దీపూర్ కబ్జాభూమిని సందర్శించిన ఎమ్మెల్సీ

మునివల్లి, జూలై 12, ప్రభాతవార్త:

మునివల్లి మండలం బుధేరా చౌరస్తాలోని జాతీయ రహదారి ప్రక్కన బర్దీపూర్ మహారాజ్ కబ్జాచేసిన కోలుకుందె సరస్వతి వ్యవసాయభూమిని శనివారం ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సందర్శించారు. ఆభూమికి సంబందించిన పత్రాలను, పట్టాపాస్ పుస్తకాలను పరిశీలించారు. తాము ఇరువై ఏళ్లుగా ఇక్కడ వ్యవసాయం చేసుకుంటూ బతుకుతున్నామని, ఈభూమిని బర్దీపూర్ మహారాజ్ కబ్జాచేసి తమను మానసిక క్షోభకు గురిచేస్తున్నాడని వారు ఆవేదన వ్యక్తంచేశారు. ఆయన నుండి తమభూమిని ఇప్పించి న్యాయం చేయాలని వేడుకున్నారు. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ రెవెన్యూ అధికారుల తప్పిదాల వల్ల భూసమస్యలు తలెత్తుతున్నాయన్నారు. ప్రభుత్వ భూముల్లో పట్టాలిచ్చి హద్దులు నిర్ణయించకపోవడం రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. సర్వే నెంబరు 30లో హద్దులు నిర్ణయించకుండా రెండెకరాలచొప్పున భూమినిపంపిణీచేశారని గ్రామస్థులు పేర్కొన్నారు. కోలుకుందె సరస్వతి గత 20 ఏళ్లుగా కబ్జాలో వుండి వ్యవసాయం చేసుకుంటున్నారని ఆయనదృష్టికి తెచ్చారు. రెవెన్యూ అధికారులు బాబాకు కొమ్ముకాస్తున్నారని ఫిర్యాదు చేశారు. ఈభూమిలో కొంతభాగం జాతీయ రహదారివిస్తరణలో పోవడంతో సరస్వతి కుటుంబీకులకు రూ.2లక్షల80వేలు నష్టపరిహారం కూడా చెల్లించారని ఈసందర్భంగా వారు గుర్తుచేశారు. ఇక్కడ ఇతరవ్యక్తులు నిర్మించిన గుడికి తన దత్తగిరి ఆశ్రమం బోర్డు తగిలించుకుని గుడి ప్రక్కన గల కోలుకుందె సరస్వతి స్థలం ఆక్రమణకు పాల్పడుతున్నాడని వివరించారు. రెవెన్యూ అధికారులతో మాట్లాడి సరస్వతి కుటుంబీకులకు న్యాయం జరిగేలా కృషిచేస్తానని ఎమ్మెల్సీ వారికి భరోసానిచ్చారు. అనంతరం మండలంలోని కంకోల్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి గ్రామానికి చెందిన నాయకులతో మాట్లాడారు.

-బర్దీపూర్ మహారాజ్ కబ్జా చేసిన భూమిని పరిశీలించిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

కబ్జాకు గురైన స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

మంత్రిని కలిసిన మున్సిపాలిటీ నాయకులు

మంత్రికి పుష్పగుచ్ఛం ఇస్తున్న దృశ్యం

గుమ్మడిదల, జూలై 12, ప్రభాతవార్త:

గుమ్మడిదల మండలం నాయకులు శుక్రవారం తెలంగాణ సచివాలయం డాక్టర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సెక్రెటేరియట్ కార్యాలయంలో మెదక్ ఉమ్మడిజిల్లా ఇన్చార్జి మంత్రి కార్మిక, ఉపాధి శిక్షణ కర్మగారములు, గనుల, భూగర్భశాఖ మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామినీ అంబేద్కర్‌సంఘం జిల్లా నాయకులు తుడుం శ్రీనివాస్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందని తెలిపారు. ఈసందర్భంగా తుడుం శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ఉమ్మడిమెదక్ అత్యధిక రైతులు సాగుచేసే ప్రాంతమని, వ్యవసాయ ఆధారిత జిల్లాగా మెతుకుసీమ మెదక్ జిల్లాగా ఉందని గుర్తుచేశారు. రైతులకు కార్మికులకు మంచి పథకాలతో లబ్ది చేకూర్చే విధంగా తమ వంతు సహాయ సహకారాలు అందించాలని మెదక్ ఉమ్మడిజిల్లాను మరింత అభివృద్ధిపథంలోకి తీసుకెళ్లాలని కోరినట్టు తెలిపారు. కార్యక్రమంలో మల్లేపల్లి ప్రకాష్, మహమ్మద్ ఖాజా, మురళీకృష్ణ, దేవేంద్రయాదవ్ తదితరులు ఉన్నట్టు తెలిపారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

చిన్నశంకరంపేట, జూలై 12, ప్రభాతవార్త:

చిన్నశంకరంపేట మండలం రుద్రారం గ్రామానికి చెందిన నర్సింలు అనారోగ్య కారణాలతో ఇటీవల మరణించగా ఈవిషయం తెలుసుకున్న లీలా గ్రూప్‌చైర్మన్ మోహన్‌నాయక్ శనివారం బాధితకుటుంబాన్ని పరామర్శించారు. నిత్యావసర సరుకులు, 25కేజీల బియ్యంతో పాటు 5వేల ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ మంచాల లక్ష్మణ్, ప్రసాద్, రాజు, నరేష్, లాలు, యాదగిరి, జైపాల్, రమేష్, రాజు, హుస్సేన్, రమేష్,శ్రీకాంత్, సంజీవులు, దుర్గయ్య, మదులు ఉన్నారు.

గవ్వలపల్లి తండాలో...

మండలపరిధిలోని గవ్వలపల్లి తండాకు చెందిన రవీందర్‌నాయక్ ఇటీవల మరణించగా ఈవిషయం తెలుసుకున్న లీలా గ్రూప్ చైర్మన్ మోహన్‌నాయక్ శనివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి, 25 కేజీల బియ్యంతోపాటు, 5వేల రుపాయల ఆర్థిక సహాయం అందించారు. ఆయన వెంట రమేష్, దీప్ సింగ్, మోహన్, చందర్, సుధాకర్,సురేష్ నాయక్, బాలక్రిష్ణ, తారాసింగ్ తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్‌పై అవగాహన కార్యక్రమం

డ్రగ్స్‌పై అవగహన కల్పిస్తున్న సిఐ విద్యాసాగర్

కొండపాక, జూలై 12, ప్రభాతవార్త:

డ్రగ్స్ బారినపడి జీవితాలను నాశనం చేసుకోవద్దని త్రీటౌన్ సిఐ విద్యాసాగర్ సూచించారు. శనివారం బందారంలో డ్రగ్స్‌పై గ్రామప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రగ్స్‌కుదూరంగా ఉండాలని సూచించారు. చెడుఅలవాట్లకు ఎంతదూరంగా ఉంటే జీవితం అంతప్రశాంతంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎఎంసి వైస్ చైర్మన్ బట్ట పర్వరాములు, మాజీ అర్‌బిఎస్ మండల కన్వీనర్ ర్యాగల దుర్గయ్య, భగవాన్‌రెడ్డి, గ్రామ ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులు, సిద్దిపేట, దుద్దుడ వాకర్స్ అసోసియెషన్ సభ్యులు, గ్రామస్థులు గంగాధర్, గంగుల వెంకటేశం, నీల సత్యం, బడెకోల్ నర్సింలు, బట్ట నరేష్, రాగల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

కాలనీ అభివృద్ధికి కృషిచేస్తున్నా

-కార్పొరేటర్ పుష్పనగేష్

కాలనీలో సమస్యలను తెలుసుకుంటున్న కార్పొరేటర్ పుష్పనగేష్

రామచంద్రాపురం, జూలై 12, ప్రభాతవార్త:

రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని కాకతీయనగర్ కాలనీ అభివృద్ధికి తనవంతు కృషిచేస్తున్నట్లు కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యురాలు బూరుగడ్డ పుష్పనగేష్ అన్నారు. శనివారం కాకతీయనగర్ కాలనీలో పర్యటించి కాలనీలో నెలకొన్న సమస్యలను కాలనీ అధ్యక్షులు అమృతసాగర్, కాలనీ కార్యవర్గ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పుష్పనగేష్ మాట్లాడుతూ సొసైటీ కార్యాలయ ఆవరణలోని పార్కుపనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయన్నారు. కాలనీలోని టీచర్స్ అపార్ట్‌మెంట్, వెంకట్‌రావు గల్లీలో త్వరలోనే అండర్‌గ్రౌండ్ డ్రైనేజిపనుల నిర్మాణం మరో వారంరోజులలో ప్రారంభం కానున్నాయన్నారు. కార్యక్రమంలో నరేంద్రబాబు, ప్రభాకర్‌రెడ్డి, జిలానీ, రాములు, ఉమాశంకర్, రమేష్‌బాబు, వెంకట్‌రావు, శేషాద్రి, సత్యనారాయణ, గొల్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

డబుల్‌బెడ్ రూంలను వెంటనే అందచేయాలి

-ఆర్‌డిఓ కార్యాలయాన్ని ముట్టడించిన లబ్ధిదారులు

ఆర్‌డిఓ కార్యాలయం ముట్టడించిన డబుల్‌బెడ్ రూం లబ్ధిదారులు

జహీరాబాద్, జూలై 12, ప్రభాతవార్త:

పట్టణ సమీపంలోని హోతి(కె) గ్రామంలో నిర్మించిన డబుల్‌బెడ్ రూం ఇండ్లను లబ్ధిదారులకు వెంటనే కేటాయించాలని సిపిఎం నాయకులు మహిపాల్ డిమాండ్‌చేశారు. శనివారం డబుల్‌బెడ్ రూం సర్టిఫికెట్లు పొందిన లబ్ధిదారులతో కలిసి హోతి(కె) గ్రామంలో ర్యాలీ నిర్వహించి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా మహిపాల్ మాట్లాడుతూ శనివారం లబ్ధిదారులకు ఇళ్ల తాళాలు ఇస్తామని మాటిచ్చిన అధికారులు రాత్రికిరాత్రి తాళాలు ఇవ్వడాన్ని వాయిదా వేయడం శోచనీయంగా ఉందని ఆందోళన వ్యక్తంచేశారు. అధికారులు స్పందించి సర్టిఫికెట్టుపొందిన లబ్ధిదారులకు వెంటనే డబుల్‌బెడ్ రూం తాళాలు కేటాయించాలని మహిపాల్ డిమాండ్‌చేశారు. అధికారులు స్పందించకుంటే పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో లబ్ధిదారులు, సిపిఎం నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు అతిఫ్ కృతజ్ఞతలు

జహీరాబాద్, జూలై 12, ప్రభాతవార్త:

ఆనారోగ్యానికి గురైన పట్టణానికి చెందిన అతిఫ్ చికిత్స నిమిత్తం ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు సిఎంఆర్ఎఫ్ పథకంలో 1లక్ష80వేల రూపాయలు మంజూరు చేయించగా నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స అందుకుని ఆరోగ్యంగా ఇంటికి చేరుకుని శనివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యేను కుటుంబసభ్యులతో కలుసుకుని కృతజ్ఞతలు తెలుపుకున్నాడు. కార్యక్రమంలో జహీరాబాద్, మొగుడంపల్లి మండలాల బిఆర్ఎస్ అధ్యక్షులు నారాయణ, సంజీవ్‌రెడ్డి, పాక్స్ చైర్మన్ మచ్చేందర్, ఎస్సి సెల్ నియోజకవర్గ అధ్యక్షులు బండి మోహన్, మాజీ పట్టణ అధ్యక్షులు యాకూబ్, మోహిద్దీన్, మాజీ సర్పంచ్ ఫోరం అధ్యక్షులు రవి కిరణ్, మాజీ సర్పంచ్ జగదీశ్వర్,దీపక్ అప్పి, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

ఆపన్న హస్తం సేవలు అభినందనీయం

-బండారు రాంమోహన్‌రావు

కార్యక్రమంలో మాట్లాడుతున్న బండారు రాంమోహన్‌రావు

గజ్వేల్ టౌన్, జూలై 12, ప్రభాతవార్త:

ఆకలికి అన్నము, వేదనకు ఔషధం లాగా ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తం అందిస్తున్న గజ్వేల్ ఆపన్నహస్తం సేవాబృందానికి అభినందనలని లోక్‌సత్తా ఉద్యమ సంస్థ ఉభయ తెలుగు రాష్ట్రాల సమన్వయకర్త బండారు రాంమోహన్‌రావు అన్నారు. శనివారం గజ్వేల్ పట్టణంలోని కోల అభిరాం గార్డెన్‌లో నిర్వహించిన ఆపన్నహస్తం సభ్యుల కుటుంబ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాంమోహన్‌రావు హాజరయ్యారు. కార్యక్రమంలో ఆపన్నహస్తం సహాయ కార్యదర్శి కొలిచెలిమె స్వామి, ఉపాధ్యక్షుడు మంగళ సాయి, కార్యవర్గ సభ్యులు శ్రీకాంత్, హనుమాన్‌దాస్, హనుమంతరావు, రాంబాబు, విజయ్, రాజు, వెంకటేష్, ధన్‌రాజ్‌తో పాటు సభ్యులు తమ తమ కుటుంబసభ్యులతో కలిసి సుమారు 300మంది వరకు పాల్గొన్నారు.

ఫంక్షన్‌హాల్‌ను వినియోగంలోకి తీసుకురావాలి

-సిపిఎం నాయకుల డిమాండ్

వెలికట్ట ఫంక్షన్ హాల్‌ను పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు

కొండపాక, జూలై 12, ప్రభాతవార్త:

ప్రభుత్వ ఫంక్షన్‌హాల్‌ను వెంటనే ప్రారంభించి వినియోగంలోకి తీసుకురావాలని సిపిఎం మండలనాయకులు అమ్ముల బాల్‌నర్సయ్య డిమాండ్ చేశారు. మండలపరిధిలోని వెలికట్టగ్రామ ఫంక్షన్‌హాల్‌ను మండల సిపిటియు బృందం శనివారం ఫంక్షన్‌హాల్‌ను పరిశీలించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ గ్రామ ప్రజల అవసరాల కోసం గత ప్రభుత్వం నిర్మించిన ఫంక్షన్‌హాల్ నిర్మాణం పూర్తి ఐనప్పటికీ దానిని ప్రారంభించకపోవడంతో నిరుపయోగంగా ఉండి మందుబాబులకు, పేకాటరాయుళ్లకు నిలయంగా మారిందన్నారు. రూ॥50లక్షలు వెచ్చించి నిర్మించిన ఫంక్షన్‌హాల్ నిరుపయోగంగా ఉండడం సరికాదన్నారు. వెంటనే అధికారులు చర్యలుతీసుకొని ఫంక్షన్‌హాల్‌ప్రారంభిస్తే వెలికట్ట, అరెపల్లి, విశ్వానాథ్‌పల్లితోపాటు మర్రిముస్తాల గ్రామా ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందన్నారు. పంక్షన్ హాల్ వంటగది నిర్మాణానికి రూ॥ 70 లక్షలు మంజూరైన పనులు పూర్తి చేయకుండా తాత్సారం చేయడం సరికాదన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు కొమురయ్య, కొమురవెల్లి కనకయ్య, రోడ్డ బెల్లమయ్య, అమ్ముల పర్వరాములు తదితరులు పాల్గొన్నారు.

సభ్యత్వాల నమోదు



సభ్యత్వాలను నమోదు చేస్తున్న టిఎస్ యుటిఎఫ్ జిల్లా నాయకులు

కంది, జూలై 12, ప్రభాతవార్త:

కాంగ్రెస్ చేసిన హామీలను అమలు చేయాలని టిఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సాయిలు అన్నారు. శనివారం టిఎస్ యుటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా కాశీపూర్, సదాశివపేట కెజిబివి పాఠశాలలను, కందిలోని మైనార్టీ రెసిడెన్షియల్ సందర్శించి సభ్యత్వాలను నమోదుచేశారు. ఈసందర్భంగా బి.సాయిలు మాట్లాడుతూ కెజిబివి, యుఆర్ఎస్ పాఠశాలల్లో విధులునిర్వహిస్తున్న ఉపాధ్యాయుల, ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా ఆడిట్ కమిటి కన్వీనర్ చందర్ రాథోడ్, నాయకులు కె.శంకర్, జయబున్నిసా, ప్రవీణ్, ఊర్మిల తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే బిసిలకు న్యాయం

కొండపాక, జూలై 12, ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీతోనే బిసిలకు న్యాయం జరుగుతుందని పిఎసిఎస్ డైరెక్టర్ బూర్గుల సురేందర్ అన్నారు. శనివారం అయన వెలికట్ట క్రాస్‌రోడ్డులో విలేకరులతో మాట్లాడారు. బిసిలకు రాబోయే స్థానికసంస్థల ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్ల కేటాయింపుతో బిసిలు రాజకీయరంగంలో అభివృద్ధి చెందుతారన్నారు. ఇప్పటి సిఎం రేవంత్‌రెడ్డి వరకు కాంగ్రెస్ పార్టీ బిసిలకు అండగా ఉంటుందన్నారు. బిసిలకు 42శాతం రిజర్వేషన్ కల్పించినందుకు సిఎం రేవంత్‌రెడ్డికి, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్‌కు, బిసి మంత్రి పొన్నం ప్రభాకర్‌కు బూర్గుల సురేందర్ కృతజ్ఞతలు తెలిపారు.

ముగ్గురు దొంగల అరెస్టు

-13 బైకులు స్వాధీనం

-వివరాలు వెల్లడించిన డిఎస్పీ సైదానాయక్

దోపిడికి గురైన బైక్‌లతో ముగ్గురు దొంగల దృశ్యం

జహీరాబాద్, జూలై 12, ప్రభాతవార్త:

ద్విచక్ర వాహనాలను దొంగలిస్తున్న ముగ్గురిని అదుపులోకి తీసుకుని 13 వాహనాలను స్వాధీనం చేసుకున్న సంఘటన శనివారం చోటుచేసుకుంది. శనివారం పట్టణంలోని పోలీసు ఠాణా ఆవరణలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సిఐ శివలింగంతో కలసి డిఎస్పి సైదానాయక్ మాట్లాడుతూ జహీరాబాద్ సమీపంలోని బీదర్‌కు వెళ్లే బైపాస్ రోడ్డు బ్రిడ్జి వద్ద సిఐ శివలింగం, ఎస్ఐ వినయ్‌కుమార్, పోలీసు సిబ్బందితో కలిసి వాహనాలను తనిఖీ చేస్తుండగా జహీరాబాద్ నుంచి బీదర్ వైపు ముగ్గురు వ్యక్తులు పల్సర్ బైక్‌పై అనుమానాస్పదంగా వెళుతుండగా వారిని ఆపి పోలీసు ఠాణాకు తరలించి తమ దైన శైలిలో విచారించగా కర్ణాటక రాష్ట్ర బీదర్ పట్టణ సమీపంలోని గున్నెల్లి గ్రామానికి చెందిన ఎండి ఫారుక్ (19), అంజాద్‌పాషా(26), లయక్(22)లు గత నాలుగు సంవత్సరాలుగా జహీరాబాద్, సదాశివపేట, సంగారెడ్డి, హైద్రాబాద్ పరిసర ప్రాంతాల్లో మోటారు బైక్‌లను దొంగలిస్తున్నట్లు తేలిందని, ముగ్గురి వద్ద 13 వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు, పలుబైక్‌ల స్పేర్‌పార్ట్స్ స్క్రాప్‌లో అమ్మినట్లు ఒప్పుకున్నారన్నారు. స్వాధీనం చేసుకున్న బైకుల విలువ 10లక్షల పరకు ఉంటుందన్నారు. బైక్ దొంగలను పట్టుకోవడంతో చొరవ చూపిన ఐడి పార్టీ సిబ్బందిని, ఎస్ఐ వినయ్‌కుమార్, జహీరాబాద్ టౌన్ హెడ్‌కానిస్టేబుల్ నర్సింలు, కానిస్టేబుల్ సంజీవరావుఉ, ఓం దేవ్, అస్లాం, ఆనంద్, హరినేత్రలను డిఎస్పి, సిఐలు ప్రత్యేకంగా అభినందించారు. సమావేశంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఈ-పంచాయతీలో ఉద్యోగ భద్రత కల్పించాలి

-ఈ-పంచాయతీ సంఘం జిల్లా అధ్యక్షులు పి.నవీన్‌గౌడ్

ఆత్మీయసమ్మేళనంలో పాల్గొన్న ఈ-పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు

జగదేవ్‌పూర్, జూలై 12, ప్రభాతవార్త:

ఈ-పంచాయతీ వ్యవస్థలో కంప్యూటర్ ఆపరేటర్లుగా 11సంవత్సరాలుగా పనిచేస్తున్నా శ్రమకు తగిన గుర్తింపు లేదని, ప్రభుత్వం తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని సిద్దిపేటజిల్లా ఈ-పంచాయతీ సంఘం అధ్యక్షుడు పి.నవీన్‌గౌడ్ అన్నారు. శనివారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కోటిలింగాల దేవాలయం ఆవరణలో ఈ-పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్స్ అసోసియేషన్ 11వ వార్షికోత్సవ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.

ముందుగా కంప్యూటర్ ఆపరేటర్స్ ఎదుర్కొంటున్న పలు సమస్యల గురించి చర్చించుకున్నారు. ఈ సంద ర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ గ్రామ పంచాయతీల్లో పంచాయతీలకు సంబంధించిన అన్నిరకాల సేవలను, గ్రామ పంచాయతీలకు సంబంధించిన లావాదేవీలను, జనన, మరణ ధృవపత్రాలను జారీచేయుట, వ్యాపార లైసెన్స్‌లు, ఇంటి నిర్మాణ అనుమతులు, వివిధ రకాల వివరాలను అంతర్జాలంలో పొందుపరుస్తూ ప్రజలకు సేవలు అందిస్తున్నామన్నారు. దీనితో పాటు ఎంపికిఓ కార్యాలయంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమపథకాలైన ప్రజాపాలన పనులు, ఎలక్షన్ పనులు తదితరవాటిని ఆన్‌లైన్‌లో పొందుపరుస్తూ సంక్షేమపథకాల అమలుకుకృషిచేస్తున్నామని, ఇచ్చే వేతనాలను 3,4నెలలకు ఒకసారి అందించడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా మని అన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి, మంత్రి సీతక్క తమసమస్యలను వెంటనేపరిష్కరించి ఉద్యోగభద్రత, ఈఎస్ఐ, పిఎఫ్‌సౌకర్యం కల్పించాలన్నారు. అంతకుముందు నూతనకార్యవర్గం ఎన్నుకోగా అధ్యక్షునిగా నవీన్ గౌడ్, ప్రధానకార్యదర్శిగా స్వామి, ఉపాధ్యక్షులుగా వేణుకుమార్, నాగరాజు, బాలకృష్ణరెడ్డి, కోశాధికారిగా బరిగె నర్సింలు, సంయుక్త కార్యదర్శులుగా వెంకట్‌రాజిరెడ్డి, శివప్రసాద్, నాగరాజురెడ్డి, ప్రచార కార్యదర్శులుగా తడ్కమడ్ల సంతోష్, బట్టు ఎల్లేశ్, సహాయకార్యదర్శిగా ఫణీంద్ర, పరశురాం, సభ్యులుగా మహేష్, శ్రీనివాస్, ఉదయ్‌కుమార్, బాలరాజు, ముఖ్య సలహాదారులుగా లక్ష్మణ్, శాలికలను ఎన్నుకున్నారు.